@vaartanews @mvnewstv
మన మీ.. వార్త
ప్రతి అక్షరం... ప్రజల కోసం
తెలుగు దిన పత్రిక
www.mivaartanews.com
TGBIL/25/A0512
ఆదివారం
06 సెప్టెంబర్ 2026
సూర్యపేట, హైదరాబాద్
MANA MI VARTA NEWS
సంపుటి : 02
సంచిక :66
పేజీలు : 12 వెల : 5/-
LN MEDIA PUBLICATION PVT LTD




PUBLISHED AT SURYAPETA | HYDERABAD | KHAMMAM | KARIMNAGAR | MAHABOOBNAGAR | NALGONDA | NIZAMABAD | WARANGAL | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KURNOOL | MANGALAGIRI | NELLORE |

# రేపటి నుంచి అసెంబ్లీ సమావేశాలు

- అధికారులకు కీలక సూచనలు చేసిన స్పీకర్, చైర్మన్
- అసెంబ్లీ సమావేశాల నిర్వహణ, వసతులపై స్పీకర్, మండలి చైర్మన్ ఆధ్వర్యంలో సమావేశం
- సభ్యులు కోరిన సమాచారం త్వరగా అందించాలని స్పీకర్ ఆదేశం - భద్రతా ఏర్పాట్లపై ఆరా
- సభలో ప్రశాంత వాతావరణం ఉండేలా చర్యలు



హైదరాబాద్

సోమవారం నుంచి తెలంగాణ అసెంబ్లీ, శాసనమండలి వర్షాకాల సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో సభ లోపల, బయట ప్రశాంత వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలని శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశించారు. సభ్యులు కోరిన సమాచారాన్ని సాధ్యమైనంత త్వరగా అందించాలని అధికారులకు సూచించారు. సమావేశాల నిర్వహణ, వసతులు, భద్రతా ఏర్పాట్లపై స్పీకర్ గడ్డం ప్రసాద్? కుమార్, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి శాసన వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఆర్థిక శాఖ అధికారులు, డీజీపీ, పోలీసు ఉన్నతాధికారులు హాజరయ్యారు. గత సమావేశాల కంటే వేగంగా, - మిగతా3లో



# డ్రగ్స్‌పై అప్రమత్తంగా ఉండాలి

- 'మొబైల్ వినియోగానికి క్రీడలే పరిష్కారం'
- 'విద్యార్థుల్లో డ్రగ్స్, స్క్రీన్ టైం విషయంలో అప్రమత్తంగా ఉండాలి'
- ఉపాధ్యాయులకు ప్రధాని మోదీ సూచన
- విద్యార్థుల్లో మాదకద్రవ్యాల వినియోగంపై ఉపాధ్యాయులు అప్రమత్తంగా ఉండాలని ప్రధాని మోదీ సూచన
- పిల్లలు మొబైల్ ఫోన్లకు బానిస కాకుండా క్రీడల వైపు మళ్లించాలని పిలుపు

# ఇక సిరిసిల్ల, సిద్దిపేటలపై దండయాత్రే

- సీట్లు పెరిగితే 117, ఇప్పుడున్నవే అయితే 90 గెలుస్తాం
- వచ్చేసారి కూడా తెలంగాణలో ఇందిరమ్మ పాలన వస్తుంది.
- వచ్చే ఎన్నికల్లోనూ కాంగ్రెస్ ప్రభుత్వమే
- నకిరేకల్‌లో పలు అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ శ్రీకారం
- రూ.32 కోట్లతో నిర్మించిన 100 పడకల ఆస్పత్రిని ప్రారంభించిన సీఎం
- నకిరేకల్‌లోని రాజీవ్‌గాంధీ మినీ స్టేడియంలో బహిరంగ సభలో పాల్గొన్న రేవంత్
- ప్రజాపాలన పోవాలి పాపాల భైరవుడు రావాలి అని వాళ్లు కోరుకుంటున్నారు
- తమ ప్రభుత్వం వచ్చిన ఏడాదిలో 70 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం



హైదరాబాద్

ఏ విషయంపైనైనా చర్చించేందుకు తాను సిద్ధమన్న సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీకి రావాలని బీఆర్?ఎస్ అధినేత కేసీఆర్‌కు సవాల్ విసిరారు. నల్గొండ జిల్లా నకిరేకల్‌లో వంద పడకల ప్రభుత్వ ఆస్పత్రిని ప్రారంభించిన అనంతరం, స్థానిక రాజీవ్‌గాంధీ మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు ఏడాదిపాటు రాకపోతే తొలగిస్తామని, వెయ్యి రోజుల్లో కేసీఆర్‌కు రూ.22 కోట్లు ఖర్చయ్యిందని, ప్రభుత్వ సొమ్ము తీసుకొని అసెంబ్లీకి రావట్లేదని అన్నారు. ప్రజల సొమ్ము తిని ప్రజా సమస్యలు ప్రస్తావించరా? అని నిలదీశారు. బీఆర్ఎస్ అనే మొక్కను తెలంగాణలో మొలకెత్తనివ్వమని, సిరిసిల్ల, సిద్దిపేటలోనూ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుస్తోందని ఆశాభావం వ్యక్తం చేశారు. 'ఈ నెలఖరుకు వస్తా, సిరిసిల్లపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తా, వచ్చే నెలలో సిద్దిపేటకు వస్తా, కాస్కోండి కల్వకుంట్ల కుటుంబమా?, సీట్లు పెరిగితే 117 సీట్లు గెలుస్తాం, ఇప్పుడున్న సీట్లే ఉంటే 90 సీట్లు గెలుస్తాం' అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజాపాలన పోవాలి - మిగతా3లో



# ఎన్నికలకు ముందు కాంగ్రెస్‌లో కీలక మార్పులు

- పలు రాష్ట్రాలకు కొత్త ఏఐసీసీ ఇన్‌ఛార్జ్‌ల నియామకం
- పలు రాష్ట్రాలకు కొత్త ఏఐసీసీ ఇన్‌ఛార్జ్‌లను నియమించిన కాంగ్రెస్ అధిష్టానం
- ఏపీ కాంగ్రెస్ వ్యవహారాల బాధ్యులుగా పీవీ మోహన్ నియామకం
- ఆదేశాలు జారీ చేసిన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్



# అసెంబ్లీ ఎన్నికల వేళ 4 రాష్ట్రాల్లో జనగణన

- ఈ డిసెంబర్ 1 నుంచే షురూ!
- ఉత్తరాఖండ్, గోవా, ఉత్తర్‌ప్రదేశ్, పంజాబ్‌లో జనగణన షెడ్యూల్ రిలీజ్
- 2026 డిసెంబర్ 1 నుంచి 2027 జనవరి 4 వరకు నిర్వహణ
- వచ్చే ఏడాదే 4 రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు

# ఫ్యూచర్ సిటీలో మెగా ప్రాజెక్ట్



- తెలంగాణకు భారీ డేటా సెంటర్.. రూ.70 వేల కోట్ల పెట్టుబడి!
- 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్లు
- తెలంగాణ ప్రభుత్వం, టీసీఎస్, హైపర్ వాల్ట్ ప్రతినిధుల మధ్య అవగాహన ఒప్పందం
- తెలంగాణలో ఓపెన్ ఏఐకు అతిపెద్ద డేటా సెంటర్‌ను ఏర్పాటు చేసే దిశగా ఈ ప్రాజెక్టు కీలకం
- తెలంగాణను ఆర్థికంగా మరింత బలోపేతం చేయడంలో.. భారీ పెట్టుబడులు కీలక పాత్ర పోషిస్తాయి
- టాటా, టీసీఎస్, హైపర్ వాల్ట్ వంటి సంస్థల భారీ పెట్టుబడులు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఊతమిస్తాయి

హైదరాబాద్

తెలంగాణలో భారీ పెట్టుబడులకు మరో అడుగు పడింది. దేశంలోనే అతిపెద్ద డేటా సెంటర్లలో ఒకటిగా నిలిచే ప్రాజెక్టును రాష్ట్రానికి తీసుకురావడానికి ప్రభుత్వం కీలక ఒప్పందం చేసుకుంది. సుమారు రూ.70 వేల కోట్ల పెట్టుబడితో.. 1 గిగావాట్ సామర్థ్యంతో డేటా సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. హైదరాబాద్ సమీపంలోని.. కొంగరకలాన్ ఫ్యూచర్ సిటీలో ఈ ప్రాజెక్టును ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. సచివాలయంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సమక్షంలో.. తెలంగాణ ప్రభుత్వం, టీసీఎస్, హైపర్ వాల్ట్ ప్రతినిధుల మధ్య అవగాహన ఒప్పందం - మిగతా3లో




# కేబినెట్ విస్తరణ ఇప్పట్లో లేనట్లే

- ఢిల్లీలో కేబినెట్ విస్తరణపై చర్చ జరగలేదు
- కేవలం కొండా సురేఖ, చిన్నా రెడ్డి అంశంపై మాత్రమే చర్చ జరిగింది
- కేబినెట్ విస్తరణపై హై కమాండ్ నుండి ఎలాంటి సమాచారం లేదు
- మంత్రివర్గ విస్తరణ ఎప్పుడు చేయాలనేది సీఎం రేవంత్ రెడ్డి ఇష్టం

సురేఖ ఎపిసోడ్, కేబినెట్ విస్తరణపై మహేష్ గౌడ్ కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్

తెలంగాణలో కేబినెట్ విస్తరణ అంశం, కొండా సురేఖ ఎపిసోడ్‌పై పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. సురేఖను కాపాడేందుకు తీవ్రంగా ప్రయత్నించినట్టు ఆయన చెప్పుకొచ్చారు. అలాగే, కేబినెట్ విస్తరణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇష్టానుసారం జరుగుతుందని తెలిపారు. మీడియా చిట్ చాట్‌లో పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. 'కేబినెట్ విస్తరణ ఇప్పట్లో లేనట్లే. ఢిల్లీలో కేబినెట్ విస్తరణపై చర్చ జరగలేదు. కేవలం కొండా సురేఖ, చిన్నా రెడ్డి అంశంపై మాత్రమే చర్చ జరిగింది. కేబినెట్ విస్తరణపై హై కమాండ్ నుండి - మిగతా3లో



# మీడియా రంగం విశ్వసనీయత కోల్పోతోంది

- నితిన్ గడ్కరీ కీలక వ్యాఖ్యలు
- ప్రజాస్వామ్యానికి మీడియా, న్యాయవ్యవస్థ కీలకం
- మీడియా రంగంలో విశ్వసనీయత సంక్షోభం సమస్య మరింత తీవ్రమైంది
- ప్రజాస్వామ్య పురోగతికి స్వతంత్ర మీడియా ఎంతో ముఖ్యం
- ప్రజలు, సమాజం కోసం పనిచేస్తే క్రెడిబిలిటీ తిరిగి సాధించొచ్చని సూచనలు

# విద్యార్థులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలి

- ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి
- పెండింగ్ స్కాలర్‌షిప్‌లు చెల్లించాలి...జిఓ 97ను రద్దు చేయాలి
- 2 లక్షల ఉద్యోగాల హామీ అమలు చేయాలి...రూ.4 వేల నిరుద్యోగ భృతి ఇవ్వాలి
- రూ.5 లక్షల విద్యా భరోసా కార్డు అమలు చేయాలి
- విదేశీ విద్యకు రూ.25 లక్షల సాయం అందించాలి
- యూత్ కమిషన్ ఏర్పాటు చేయాలి...విద్యారంగ బడ్జెట్‌ను పెంచాలి
- యూత్ డిక్లరేషన్‌లోని హామీలన్నీ అమలు చేయాలి
- విద్యార్థులను నమ్మించి మోసం చేశారు
- వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనపై బిఆర్ఎస్వీ విద్యార్థుల నిరసన

ఉమ్మడి జిల్లా మహబూబ్నగర్ బ్యూరో సెప్టెంబర్ 05 మీ వార్త







వనపర్తి: ఎన్నికల సమయంలో విద్యార్థులు, యువత, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయకుండా మోసం చేసిందని బిఆర్ఎస్వీ వనపర్తి జిల్లా అధ్యక్షుడు హేమంత్ ముదిరాజ్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రభుత్వ వైఖరికి నిరసనగా శుక్రవారం వనపర్తిలో విద్యార్థులతో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా హేమంత్ ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో విద్యార్థులు కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యార్థులు, యువత, నిరుద్యోగుల సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ముఖ్యంగా 2 లక్షల ఉద్యోగాల భర్తీ, రూ.4 వేల నిరుద్యోగ భృతి, విద్యార్థినులకు స్కూటీలు, రూ.5 లక్షల విద్యా భరోసా కార్డు, యూత్ కమిషన్ ఏర్పాటు, రూ.10 లక్షల వడ్డీలేని రుణాలు వంటి హామీలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని కోరారు.

**ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలి...**

రాష్ట్రంలోని పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఎంతో కీలకమని నాయకులు పేర్కొన్నారు. కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులపై ఫీజుల భారం పడకుండా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల చదువులు ఆర్థిక ఇబ్బందుల కారణంగా మధ్యలో ఆగిపోకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.

**విదేశీ విద్యార్థులకు రూ.25 లక్షల సాయం ఇవ్వాలి...**

విదేశీ విద్యకు అర్హత సాధించిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు రూ.25 లక్షల ఆర్థిక సాయం అందించాలని నాయకులు డిమాండ్ చేశారు. విద్యార్థులకు ఉన్నత విద్యావకాశాలు కల్పించడంలో ప్రభుత్వం మరింత చొరవ చూపాలని కోరారు.

**జిఓ 97ను రద్దు చేయాలి...**

పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తును ప్రభావితం చేసే జిఓ 97ను తక్షణమే రద్దు చేయాలని బిఆర్ఎస్వీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ ఉత్తర్వులపై విద్యార్థుల్లో ఉన్న ఆందోళనలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుని తగిన నిర్ణయం తీసుకోవాలని కోరారు. విద్యారంగానికి బడ్జెట్ పెంచాలి, ప్రభుత్వ విద్యా సంస్థల్లో మౌలిక వసతులు, అధ్యాపకుల కొరత, విద్యార్థుల సంక్షేమం వంటి అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలని నాయకులు కోరారు. విద్యారంగానికి బడ్జెట్ కేటాయింపులు పెంచడంతో పాటు ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు.

**యూత్ డిక్లరేషన్ హామీలను నెరవేర్చాలి...**

యువతకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేయాలని నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగ భృతి, యువతకు ఆర్థిక అవకాశాలు, విద్యార్థుల సంక్షేమానికి సంబంధించిన హామీలపై ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని డిమాండ్ చేశారు. హామీలు ఇచ్చి అధికారంలోకి రావడం కాదు.. వాటిని అమలు చేసి విద్యార్థులు, యువతకు అండగా నిలవాలి" అని నాయకులు పేర్కొన్నారు.

హామీలన్నీ అమలు చేయాలి, విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే మరింత పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని బిఆర్ఎస్వీ నాయకులు హెచ్చరించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ల బకాయిలను వెంటనే విడుదల చేయడంతో పాటు యూత్ డిక్లరేషన్‌లోని హామీలన్నింటినీ నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్వీ వనపర్తి ఇన్‌చార్జి సూర్యవంశం గిరి, బిఆర్ఎస్ సోషల్ మీడియా ఇన్‌చార్జి సునీల్ వాల్మీకి, శివ గౌడ్, సిరివాటి శంకర్, జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, మాజీ కౌన్సిలర్ ఉంగుళం తిరుమల్ తదితరులు మాట్లాడారు... ఈ కార్యక్రమంలో వివిధ మండలాల నాయకులు, పలువురు సర్పంచులు, బిఆర్ఎస్ , బిఆర్ఎస్వీ నాయకులు, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, యువజన నాయకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో ర్యాలీలో పాల్గొన్నారు. అలాగే జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, పట్టణ అధ్యక్షుడు రమేష్ గౌడ్, ప్రేమనాథ్ రెడ్డి, చిట్యాల రాము, గాలిగల్ల క్రాంతికుమార్, జీవీ ప్రసాద్, విజయ్ మోహన్, అలీమ్, జోయబ్ హుస్సేన్, యుగంధర్ రెడ్డి, లక్ష్మణ్ గౌడ్, నాగరాజ్, బేధడి కుమార్, ఇమ్రాన్, మునికుమార్, అస్లాం, అఖిలేందర్, చంద్రశేఖర్, మంద రాము, రవి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు...

# బీఆర్ఎస్ అంటేనే తప్పుడు ప్రచారం

- వెయ్యి రోజుల కాంగ్రెస్ ప్రజాపాలనకు ఘనంగా విజయోత్సవం
- ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి రాజీవ్ చౌరస్తా వరకు భారీ బైక్ ర్యాలీ
- బీఆర్ఎస్ విమర్శలకు మంత్రి సీతక్క ఘాటు కౌంటర్

ఉమ్మడి జిల్లా మహబూబ్నగర్ బ్యూరో సెప్టెంబర్ 05 మీ వార్త

వనపర్తి టౌన్ : కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వం వెయ్యి రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా వనపర్తి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా విజయోత్సవ కార్యక్రమాలు నిర్వహించాయి. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి చిట్యాల రోడ్డు మీదుగా భారీ బైక్ ర్యాలీ నిర్వహించి కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనను ప్రజల్లోకి తీసుకెళ్లారు. అనంతరం రాజీవ్‌గాంధీ చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్ రాజకీయ విమర్శలు, ప్రతివిమర్శలతో హాట్‌హాట్‌గా సాగింది. ఈ కార్యక్రమానికి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, స్థానిక ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, ఎంపీ మల్లు రవి, వనపర్తి డీసీసీ అధ్యక్షుడు శివసేనారెడ్డి తదితరులు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు.

**బీఆర్ఎస్ అంటేనే తప్పుడు ప్రచారం...**

కార్నర్ మీటింగ్‌లో మంత్రి సీతక్క బీఆర్ఎస్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. పదేళ్లు అధికారంలో ఉన్న సమయంలో ప్రజలకు ఏమీ చేయని బీఆర్ఎస్.. ప్రస్తుతం ప్రజల కోసం పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం సిగ్గుచేటని అన్నారు. పదేళ్లలో ఏం చేశారు? ఇప్పుడు చేస్తున్న విమర్శలకు సమాధానం చెప్పాలి" అంటూ బీఆర్ఎస్ నాయకులకు సీతక్క సవాల్ విసిరారు.

**ప్రతి నియోజకవర్గానికి రూ.2 వేల కోట్ల అభివృద్ధి పనులు...**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో సుమారు రూ.2 వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులు చేపడుతున్నామని సీతక్క తెలిపారు. ప్రజా అవసరాలను గుర్తించి రహదారులు, తాగునీరు, సంక్షేమం, విద్య, ఇతర మౌలిక వసతులపై ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు.

**కళ్యాణలక్ష్మిపై బీఆర్ఎస్‌కు సీతక్క కౌంటర్...**

కళ్యాణలక్ష్మి పథకంపై ఎవరో కేసు వేస్తే దానికి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బాధ్యులను చేస్తూ బీఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని సీతక్క మండిపడ్డారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను పొందుతూ కూడా తమకు ఏమీ అందలేదని చెప్పేవారిపై సీతక్క ఘాటుగా స్పందించారు.



**72 వేల ఉద్యోగాలు ఇచ్చింది నిజం కాదా?**

ఉద్యోగాల విషయంలోనూ బీఆర్ఎస్ నాయకులను సీతక్క ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 72 వేల ఉద్యోగాలు ఇచ్చిన విషయం వాస్తవం కాదా? అని నిలదీశారు.

ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తూ ఉద్యోగ నియామకాలు చేపడుతున్నామని తెలిపారు. అంగన్‌వాడీ వ్యవస్థను బలోపేతం చేసేందుకు నియామకాలు చేపట్టడంతో పాటు పోలీస్ శాఖలోనూ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు విడుదల చేశామని గుర్తుచేశారు. పదేళ్లు అధికారంలో ఉన్న సమయంలో లక్ష ఉద్యోగాలు కూడా ఇవ్వని బీఆర్ఎస్ నాయకులు ఇప్పుడు ఉద్యోగాల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని సీతక్క విమర్శించారు.

**15 లక్షల రేషన్ కార్డులు... 4 లక్షల ఇందిరమ్మ ఇళ్లు...**

కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 15 లక్షల రేషన్ కార్డులు, నాలుగు లక్షల ఇందిరమ్మ ఇళ్లు అందించిందని సీతక్క తెలిపారు. లక్షలాది కుటుంబాలకు విద్యుత్ సౌకర్యం కల్పించి వారి ఇళ్లలో వెలుగులు నింపామని అన్నారు. అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు.

**వనపర్తి అభివృద్ధికి రూ.300 కోట్ల పనులు...**

వనపర్తి నియోజకవర్గ అభివృద్ధికి ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్, మహిళా శిశు సంక్షేమ శాఖల సహకారంతో సుమారు రూ.300 కోట్లతో అభివృద్ధి పనులకు బాటలు వేశామని మంత్రి సీతక్క తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే మేఘారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి చేస్తున్న కృషిని ఆమె అభినందించారు.

**హామ్ ప్రాజెక్టుతో గ్రామీణ రహదారులకు కొత్త రూపు...**

హామ్ ప్రాజెక్టు కింద సుమారు రూ.70 కోట్లతో పంచాయతీరాజ్ రహదారుల అభివృద్ధికి శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉందని సీతక్క అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు మెరుగుపడితే ప్రజల రవాణా ఇబ్బందులు తగ్గుతాయని, గ్రామాలు అభివృద్ధి పథంలో మరింత వేగంగా ముందుకు సాగుతాయని పేర్కొన్నారు.

**మహబూబ్‌నగర్ మట్టి బిడ్డలతో ఆత్మీయ బంధం...**

మహబూబ్‌నగర్ మట్టి బిడ్డలతో, ములుగు ప్రాంత ప్రజలతో తనకు ఆత్మీయ అనుబంధం ఉందని సీతక్క అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో ఈ ప్రాంత ప్రజలకు ఎంతో అనుబంధం ఉందని పేర్కొన్నారు. ప్రజల ఆశీస్సులతో కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనను విజయవంతంగా పూర్తి చేసుకుందని, రానున్న రోజుల్లో మరింత వేగంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తామని సీతక్క స్పష్టం చేశారు.

**కదిలిన కాంగ్రెస్ శ్రేణులు...విజయవంతమైన బైక్ ర్యాలీ...**

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి ప్రారంభమైన బైక్ ర్యాలీలో కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బైక్‌లపై పార్టీ జెండాలతో కార్యకర్తలు, నాయకులు ర్యాలీగా తరలివెళ్లారు. అనంతరం రాజీవ్‌గాంధీ చౌరస్తాలో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌కు భారీగా కార్యకర్తలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, సర్పంచులు, ఉపసర్పంచులు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు...

## భక్తిశ్రద్ధలతో గోకులాష్టమి వేడుకలు

ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి
శ్రీకృష్ణుడి జన్మదిన వేడుకల్లో పెద్ద ఎత్తున పాల్గొన్న ప్రజలు
యాదవ సోదరుల ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు




ఉమ్మడి జిల్లా మహబూబ్నగర్ బ్యూరో సెప్టెంబర్ 05 మీ వార్త



వనపర్తి టౌన్ : శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా వనపర్తి పట్టణంలో గోకులాష్టమి వేడుకలు భక్తిశ్రద్ధలతో, ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని నందగోపాలస్వామి యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాల్లో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం ప్రత్యేక పూజలు, గోకులాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఉదయం నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే మేఘారెడ్డి పాల్గొన్నారు. శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో సందడిగా మారింది.

ఉట్టి కొట్టే కార్యక్రమంలో ఉత్సాహం, సాయంత్రం వనపర్తి పట్టణంలోని పాత బజారులో శ్రీకృష్ణ టెంపుల్ ఎదురుగా ఏర్పాటు చేసిన ఉట్టి కొట్టే కార్యక్రమంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. యువత ఉత్సాహంగా ఉట్టి కొట్టే కార్యక్రమంలో పాల్గొనగా, పెద్ద సంఖ్యలో ప్రజలు, మహిళలు, పిల్లలు కార్యక్రమాన్ని తిలకించారు. సంప్రదాయబద్ధంగా నిర్వహించిన ఈ వేడుకలు స్థానికంగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

**యాదవ సోదరులకు అభినందనలు... ఎమ్మెల్యే**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ శ్రీకృష్ణుడి జన్మదినాన్ని పురస్కరించుకుని ఇంత ఘనంగా వేడుకలు నిర్వహించడం అభినందనీయమన్నారు. అందరి ఆరాధ్య దైవమైన శ్రీకృష్ణుడి జన్మదిన వేడుకలు దేశవ్యాప్తంగా కన్నుల పండుగగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం సంప్రదాయాలను కొనసాగిస్తూ ప్రజలందరినీ ఏకం చేసే విధంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్న యాదవ సోదరులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సంప్రదాయాలకు ప్రతీకగా గోకులాష్టమి, శ్రీకృష్ణుడి జీవితం ధర్మం, నీతి, స్నేహం, మానవతా విలువలకు ప్రతీకగా నిలుస్తుందని, ఆయన బోధనలు నేటి తరానికి కూడా మార్గదర్శకంగా ఉంటాయని నాయకులు పేర్కొన్నారు. ఇలాంటి పండుగలు ప్రజల్లో ఐక్యత, సోదరభావాన్ని పెంపొందించడంతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించేందుకు దోహదపడతాయని అన్నారు. పెద్ద ఎత్తున పాల్గొన్న ప్రజలు, గోకులాష్టమి వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, యాదవ సంఘం పెద్దలు, యువకులు, మహిళలు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పాతబజారు ప్రాంతం వేడుకలతో సందడిగా మారగా, భక్తులు, యువత ఉత్సాహంగా పాల్గొనడంతో పండుగ వాతావరణం నెలకొంది. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన నిర్వాహకులను పలువురు అభినందించారు.

## వైఎస్ఆర్ సీపీ బలోపేతంపై కీలక భేటీ

- ప్రజలకు మరింత చేరువయ్యేలా కార్యాచరణ
- రానున్న రోజుల్లో విస్తృతంగా పార్టీ కార్యక్రమాలు
- ఆర్. శ్యామలతో కె. బాల్ రెడ్డి కీలక భేటీ

ఉమ్మడి జిల్లా మహబూబ్నగర్ బ్యూరో సెప్టెంబర్ 05 మీ వార్త



వైఎస్ఆర్ సీపీ పార్టీ అధికార ప్రతినిధి ఆర్. శ్యామలతో ఆర్.సి.డి.ఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ కె. బాల్ రెడ్డి హైదరాబాద్‌లోని ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలు, రానున్న రోజుల్లో చేపట్టాల్సిన కార్యక్రమాలు, పార్టీ కార్యకలాపాలను మరింత విస్తృతం చేయడం వంటి అంశాలపై ఇరువురు సుదీర్ఘంగా చర్చించారు.

పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రజలకు చేరువయ్యేలా భవిష్యత్ కార్యాచరణను రూపొందించాల్సిన అవసరంపై అభిప్రాయాలను పంచుకున్నారు. రానున్న రోజుల్లో పార్టీ కార్యక్రమాలను సమన్వయంతో ముందుకు తీసుకెళ్లే అంశాలపై కూడా చర్చ జరిగినట్లు తెలిపారు...

## గణేష్ ఉత్సవాలపై ఎస్సై హరిప్రసాద్ ఫోకస్!

- అన్ని మండపాల నిర్వాహకులు హాజరు కావాలి
- మండప నిర్వాహకులారా...స్టేషన్‌కు రండి!
- ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాల నిర్వహణే లక్ష్యం
- సోమవారం ఉదయం 10 గంటలకు కీలక సమావేశం



ఉమ్మడి జిల్లా మహబూబ్నగర్ బ్యూరో సెప్టెంబర్ 05 మీ వార్త

వనపర్తి టౌన్ : గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు వనపర్తి పట్టణ పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. వనపర్తి పట్టణ ఎస్సై హరిప్రసాద్ పిలుపుమేరకు పట్టణంలోని అన్ని గణేష్ మండపాల నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులు సోమవారం ఉదయం 10 గంటలకు వనపర్తి పోలీస్ స్టేషన్‌కు హాజరుకావాలని పోలీసులు సూచించారు.

**ఉత్సవాల నిర్వహణపై పోలీసుల మార్గదర్శకాలు...**

గణేష్ ఉత్సవాల సందర్భంగా తీసుకోవాల్సిన భద్రతా చర్యలు, శాంతిభద్రతల పరిరక్షణ, మండపాల వద్ద జనసందోహం నియంత్రణ, ట్రాఫిక్ సమస్యలు, ఊరేగింపుల నిర్వహణ తదితర అంశాలపై నిర్వాహకులకు ఎస్సై హరిప్రసాద్ ఆధ్వర్యంలో సూచనలు, సలహాలు అందించనున్నారు.

# రైతుల భూములను లాక్కునే హక్కు కాంగ్రెస్





- ప్రభుత్వానికి లేదు. జిల్లా అధ్యక్షుడుగంటా రవి కుమార్

మన మీ వార్త సెప్టెంబర్ 05 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

- ఇందిరా పార్క్ వద్ద తెలంగాణ రాష్ట్ర బీజేపీ ఆధ్వర్యంలో చేపట్టిన మహాధర్నా కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్.- రైతుల ఆస్తులను 'నిషేధిత జాబితా' లో పెట్టడం దుర్మార్గం.
-భూభారతి' పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న భూ అక్రమాలపై అసెంబ్లీ హౌస్ కమిటీ వేయాలి.
-రైతులకు, భూ బాధితులకు న్యాయం జరిగే వరకు బీజేపీ పోరాటం ఆపదు.
కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'భూభారతి' రెవెన్యూ పోర్టల్ లోని లోపాలు, సెక్షన్ 22ఏ పేరుతో సామాన్య రైతులు, పేదల భూములను నిషేధిత జాబితాలో పెట్టి వేధించడాన్ని నిరసిస్తూ హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద తెలంగాణ రాష్ట్ర బీజేపీ ఆధ్వర్యంలో చేపట్టిన మహాధర్నా



కార్యక్రమంలో బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ పాల్గొన్నారు.
బీజేపీ సభాపక్షా నేత ఏలిటి మహేశ్వర్ రెడ్డి, పార్లమెంట్ సభ్యులు శ్రీ ఈటల రాజేందర్ గార్ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఎన్. రాం చందర్ రావు గారు, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ గారు, కేంద్ర మంత్రులు మరియు బిజెపి ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎంపీలు, మాజీ ఎమ్మెల్యేలు, బిజెపి రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా గంట రవికుమార్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు, పేదల భూ హక్కులను కాలరాస్తోందని మండిపడ్డారు. తరతరాలుగా సాగు చేసుకుంటున్న, రిజిస్ట్రేషన్లు కలిగి ఉన్న భూములను సైతం రాత్రికి రాత్రి 22ఏ జాబితాలో చేర్చి రైతులను ముంచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విధానం వల్ల వరంగల్ జిల్లాలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది రైతులు తమ భూములపై హక్కులు కోల్పోయి, అప్పులు పుట్టక, భూములు అమ్ముకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా తన మొండివైఖరి వీడి భూ బాధితుల సమస్యలను పరిష్కరించాలని, లేనిపక్షంలో బీజేపీ రాష్ట్ర శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు గార్ల పిలుపు మేరకు అసెంబ్లీ ముట్టడికి కూడా వెనుకాడబోమని గంట రవికుమార్ హెచ్చరించారు. వరంగల్ జిల్లాలోని ప్రతీ ఒక్క రైతుకు, భూ బాధితుడికి న్యాయం జరిగే వరకు బీజేపీ క్షేత్రస్థాయిలో పోరాటాన్ని కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.

# కాంగ్రెస్ దగా పాలనపై బీఆర్ఎస్ నిరసన...

- అంబేద్కర్ నగర్ నోబుల్ స్కూల్ వద్ద వంటా వార్పు..
- రోడ్డుపైనే మహిళలతో భోజనం చేసిన చామకూర మహేందర్ రెడ్డి...
- హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం..
- మహిళలు, వృద్ధులు, విద్యార్థులకు తీరని అన్యాయం.

జవహర్ నగర్ సెప్టెంబర్ 5:(వార్త ప్రతినిధి)





జవహర్ నగర్: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోందని మాజీ మేయర్ మేకల కావ్య విమర్శించారు. 1000 రోజుల కాంగ్రెస్ దగా పాలనకు నిరసనగా బి.ఆర్.ఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ నగర్ నోబుల్ స్కూల్ వద్ద నిర్వహించిన వంటా వార్పు కార్యక్రమానికి మహిళలు, వృద్ధులు స్వచ్ఛందంగా పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. రోడ్డుపైనే పొయ్యిలు వెలిగించి వంటలు చేసి మహిళలతో కలిసి మాజీ మేయర్, కార్పొరేటర్లు వంట చేస్తూ నిరసన తెలిపారు.

ఈ సందర్భంగా చామకూర మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో ఒక్కొక్కటిగా ప్రజలకు దూరం చేస్తున్నారని మండిపడ్డారు. కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకాల కింద ఇస్తామన్న తులం బంగారం ఎక్కడుందని ప్రశ్నించారు. పేద కుటుంబాల్లో ఆడపిల్లల వివాహాలకు అండగా నిలిచిన ఈ పథకాలను నిర్వీర్యం చేసేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆరోపించారు. మహిళలకు నెలకు రూ.2,500 ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. ఇప్పటికీ ఆ హామీని అమలు చేయలేదన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించామని గొప్పలు చెప్పుకుంటూ.. మరోవైపు పురుషులపై చార్జీల భారం పెంచి కుటుంబాల్లోనే పంచాయతీలు పెట్టే పరిస్థితి తీసుకొచ్చారని చామకూర మహేందర్ రెడ్డి విమర్శించారు.

మహిళల రక్షణకు పటిష్టమైన భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం.. ఆ హామీని కూడా పట్టించుకోవడం లేదన్నారు. మహిళా సంఘాలకు పక్కా భవనాలు నిర్మిస్తామని చెప్పి ఆ హామీని పక్కన పెట్టారని ఆరోపించారు. బి.ఆర్.ఎస్ హయాంలో మహిళా సంఘాలకు నిర్మించిన భవనాలే నేటికీ కనిపిస్తున్నాయని, మహిళా సంఘాల సభ్యులను అడిగితే ఎవరు వారి కోసం పనిచేశారో చెబుతారని అన్నారు.

మహిళా కమిషన్‌ను బలోపేతం చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం.. మహిళల సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టకుండా కమీషన్ల వసూళ్లకే ప్రాధాన్యత ఇస్తోందని విమర్శించారు.

కేసీఆర్ కిట్‌ను మాయం చేసి గర్భిణీలు, బాలింతలకు అందాల్సిన భరోసాను దూరం చేశారని, మహిళలకు రూ.2,500 ఇవ్వకుండా మోసం చేశారని ఆరోపించారు. విద్యార్థినులకు ఇస్తామన్న స్కూటీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. వృద్ధులకు కేసీఆర్ ప్రభుత్వం అందించిన పెన్షన్లే తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా చేసిందేముందని నిలదీశారు.

ఈ కార్యక్రమంలో మేకల కావ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటినీ వెంటనే అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. మహిళలు, వృద్ధులు, విద్యార్థులు, పేదల సంక్షేమాన్ని విస్మరిస్తే ప్రజల నుంచి తీవ్ర ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు.

ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ ప్రభుత్వానికి గుర్తుచేస్తూ.. ప్రజల పక్షాన బి.ఆర్.ఎస్ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని మాజీ మేయర్ మేకల కావ్య స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ మాజీ కార్పొరేటర్లు జిట్టా శ్రీవాణి శ్రీనివాస్ రెడ్డి, పల్లపు రవి, అల్లూరి సంగీత రాజశేఖర్, మునగాల సతీష్, నాయకులు, బండ కింద ప్రసాద్ గౌడ్, సింగన బాలరాజ్, మూల సోమయ్య గౌడ్, సిద్దులు, అహ్మద్ పాషా, స్వామి, అశోక్, కేతమ , కో ఆప్షన్ సభ్యులు శోభా రెడ్డి మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# హనుమకొండ కుడా ఛైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించిన గుండు సుదారాణి

- పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్ రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు,జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి
- కుడా చైర్ పర్సన్ గా బాధ్యతలు స్వీకరించిన గుండు సుధారాణి కి అభినందనల వెల్లువ

మన మీ వార్త సెప్టెంబర్ 05 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.





కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (కుడా) ఛైర్‌పర్సన్‌గా గుండు సుదారాణి శనివారం బాధ్యతలు స్వీకరించారు. హనుమకొండలోని కుడా కార్యాలయంలో నిర్వహించిన పదవీ బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో భాగం గా....ఛాంబర్ లో అధికారికంగా కుడా ఛైర్ పర్సన్ గా గుండు సుధారాణి పదవీ బాధ్యతలు చేపట్టారు. వరంగల్ పశ్చిమ, స్టేషన్ ఘన్ పూర్, పరకాల ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్ రెడ్డి, కుడా వైస్ ఛైర్మన్/ హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, జి డబ్ల్యు ఎం సి కమిషనర్ వెంకన్న, తదితరుల సమక్షంలో కుడా ఛైర్ పర్సన్ గా గుండు సుధారాణి బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన గుండు సుధారాణి కి ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్, జి డబుల్ ఎంసీ కమిషనర్, పుష్పగుచ్చాలు, పూల మొక్కలను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.
కుడా ఛైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం గుండు సుదారాణి మాట్లాడుతూ... తనకు ఈ బాధ్యతలు అప్పగించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. కుడా పరిధిలో పట్టణాభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించడంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు.
ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి కోసం ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతో కృషి చేస్తామని పేర్కొన్నారు.
ఈ సందర్భంగా కుడా సిపిఓ అజిత్ రెడ్డి, ఈఈ భీమ్ రావు, వివిధ శాఖల అధికారులు, పలువురు ప్రజా ప్రతినిధులు, సిబ్బంది పాల్గొని నూతనంగా కుడా చైర్‌పర్సన్ గా బాధ్యతలు స్వీకరించిన గుండు సుధారాణికి అభినందనలు తెలిపారు.

## బిఆర్ఎస్ నాయకుల ఆశీర్వాదం

చిట్యాల సెప్టెంబర్ 5 మీ వార్త

చిట్యాల మండల కేంద్రానికి చెందిన పిట్టల భాగ్యలక్ష్మి--రామచంద్రు దంపతుల కుమారుడు వంశీకృష్ణ నిహారికల వివాహం శనివారం రోజున ఫంక్షన్ హాల్లో జరగగా వివాహానికి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు అల్లం రవీందర్ మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్ పిఎసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి యూత్ మండల అధ్యక్షులు తవుటం నవీన్ బిఆర్ఎస్ నాయకులు వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గుండా సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## కాకతీయ డెవలప్మెంట్ అథారిటీ (కూడా) చైర్ పర్సన్ గా గుండు సుధారాణి బాధ్యతలు స్వీకరణ

మన మీ వార్త సెప్టెంబర్ 05 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.



కుడా చైర్ పర్సన్ గా కుడా కార్యాలయంలో భాధ్యతలు చేపట్టిన గుండు సుధారాణి ఈ కార్యక్రమం లొ కలెక్టర్ చాహత్ భాజుపాయ్.. ఎమ్మెల్యేలు కడియం శ్రీ హరి నాయిని రాజేందర్ రెడ్డి.. రేవూరి ప్రకాష్ రెడ్డి.. రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ.. కుడా అధికారి అజిత్ రెడ్డి.. తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





ఉప్పల్, సెప్టెంబర్ 5 ( మన మీ వార్త):

దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఎన్ జి ఆర్ ఐ వద్ద నిర్వహిస్తున్న శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలు, అభిషేక కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గారు స్వామివారి ఆశీస్సులు పొందారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ నిర్వాహకులు చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించారు.
ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, నియోజకవర్గంలో శాంతి, సౌభాగ్యం, అభివృద్ధి మరింతగా విస్తరించాలని స్వామివారిని కోరడం జరిగింది ఎమ్మెల్యే తెలిపారు. ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించడం అభినందనీయమని పేర్కొంటూ, ఉత్సవాల్లో పాల్గొనే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఓ వెంకన్న బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ప్రవీణ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు, యువత సమస్యల పరిష్కారం కోసం భారీ ర్యాలీ

- ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





ఉప్పల్, సెప్టెంబర్ 5 ( మన మీ వార్త):

విద్యార్థులు, యువత ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు విద్యార్థులు, నిరుద్యోగ యువత ఆధ్వర్యంలో శుక్రవారం భారీ ర్యాలీ నిర్వహించారు.
రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే చెల్లించాలి, జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలి, యూత్ డిక్లరేషన్‌ను అమలు చేయాలి అనే ప్రధాన డిమాండ్లతో ఈ ర్యాలీ చేపట్టారు. ఈసీఐఎల్ రోడ్ ( రౌండ్ బిల్డింగ్ ) వద్ద ప్రారంభమైన ఈ భారీ ర్యాలీ రాధిక చౌరస్తా రోడ్ వరకు కొనసాగింది. ఈ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులు, యువతకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు, నిరుద్యోగ యువత భవిష్యత్తుతో ముడిపడి ఉన్న సమస్యలను ప్రభుత్వం సీరియస్‌గా పరిగణించి వెంటనే పరిష్కరించాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న రీయింబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించడంతో పాటు, నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను అమలు చేసి ఉద్యోగ అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. యువతకు భవిష్యత్తుపై భరోసా కల్పించేందుకు జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేసి, యూత్ డిక్లరేషన్‌ను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యార్థుల విద్యాభ్యాసానికి ఆర్థిక ఇబ్బందులు అడ్డంకిగా మారకుండా రీయింబర్స్‌మెంట్ బకాయిలను త్వరితగతిన విడుదల చేయాలని అన్నారు. ఈ ర్యాలీలో ఉప్పల్ నియోజకవర్గానికి చెందిన మాజీ కార్పొరేటర్లు ,విద్యార్థులు, నిరుద్యోగ యువత, యువజన నాయకులు, విద్యార్థి సంఘాల ప్రతినిధులు యువ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విద్యార్థుల హక్కుల కోసం -- యువత భవిష్యత్తు కోసం -- హామీల అమలు కోసం ఐక్యంగా పోరాడుదాం అంటూ నినాదాలతో ర్యాలీ ఉత్సాహంగా సాగింది.

## రైతుల సరైతుల సమస్యల పరిష్కారానికి రీ సర్వే ఎంతగానో ఉపయోగపడుతుంది.



మన మీ వార్త సెప్టెంబర్ 05 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

రాయపర్తి మండలం, సెప్టెంబర్ 5:రాయపర్తి మండలం కొండాపురం గ్రామంలో నిర్వహిస్తున్న రీ సర్వే కార్యక్రమాన్ని రాయపర్తి తహసీల్దార్ శ్రీనివాస్ తో కలిసి వరంగల్ ఆర్డీవో సుమగార్లు పరిశీలించారు. ఈ సందర్భంగా రీ సర్వే ప్రక్రియ, దాని ద్వారా రైతులకు కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించారు. భూ సరిహద్దులు, భూ విస్తీర్ణం తదితర అంశాల్లో తలెత్తే సమస్యల పరిష్కారానికి రీ సర్వే ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో చేపడుతున్న రీ సర్వే ద్వారా భూములకు సంబంధించిన వివరాలు స్పష్టంగా నమోదు చేయబడతాయని పేర్కొన్నారు. రీ సర్వే కార్యక్రమం విజయవంతంగా పూర్తయ్యేందుకు రైతులందరూ అధికారులకు పూర్తి సహకారం అందించాలని కోరారు. సర్వే సమయంలో అవసరమైన భూ పత్రాలు అందుబాటులో ఉంచుకుని, తమ భూముల వివరాలను సక్రమంగా తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్లు, లైసెన్స్డ్ సర్వేయర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు బియ్యం బస్తాలు పంపిణీ చేసిన మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్నా నాగేశ్వరరావు



రామంతాపూర్, సెప్టెంబర్ 5 ( మన మీ వార్త):

ఆర్థికంగా వెనుకబడిన, శారీరక వైకల్యంతో ఇబ్బందులు పడుతున్న దివ్యాంగులను ఆదుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని రామంతాపూర్ మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్నా నాగేశ్వరరావు అన్నారు.రామంతాపూర్ డివిజన్‌లో దివ్యాంగులకు తన సొంత ఖర్చులతో ఉచితంగా బియ్యం బస్తాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న దివ్యాంగులకు అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుండి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సూరం శంకర్, నందు తదితరులు పాల్గొన్నారు..

## పేదల కంటి ఆరోగ్యమే లక్ష్యంగా ఉచిత కంటి వైద్య శిబిరం.



మన మీ వార్త సెప్టెంబర్ 05 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

గంట రవికుమార్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రఫీ. శివనగర్ పేద, మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన కంటి వైద్య సేవలను ఉచితంగా అందించాలనే సంకల్పంతో గంట రవికుమార్ ఫౌండేషన్ మరియు శంకర కంటి ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రఫీ తెలిపారు. సెప్టెంబర్ 6న ఆదివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు శివనగర్‌లోని కార్మిక పరపతి సంఘం ఫంక్షన్ హాల్ ఆవరణలో కంటి పరీక్షలు నిర్వహించనున్నట్లు చెప్పారు. శంకర కంటి ఆసుపత్రికి చెందిన నిపుణులైన కంటి వైద్యులు, టెక్నీషియన్లు ఆధునిక పరికరాలతో ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. ఈ శిబిరం గురించి శివనగర్‌లోని ప్రతి ఒక్కరికీ సమాచారం అందించేందుకు గత 15 రోజులుగా ఫౌండేషన్ సభ్యులు విస్తృతంగా ప్రచారం నిర్వహించారని తెలిపారు. ప్రతి డివిజన్, ప్రతి వీధి, ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేయడంతో పాటు కంటి ఆరోగ్యంపై అవగాహన కల్పించామని చెప్పారు. సోషల్ మీడియా వేదికల ద్వారా కూడా విస్తృత ప్రచారం నిర్వహించినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా ఈ ఉచిత కంటి వైద్య శిబిరం సమాచారం మరింతమంది ప్రజలకు చేరేలా ప్రెస్, మీడియా మిత్రులు తమ పత్రికలు, న్యూస్ ఛానళ్లు, డిజిటల్ మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని మహమ్మద్ రఫీ విజ్ఞప్తి చేశారు. దృష్టి లోపం లేని సమాజం నిర్మించడమే మా లక్ష్యం. పేద ప్రజలకు వైద్యం అందించడమే గంట రవికుమార్ ఫౌండేషన్ ప్రధాన ఉద్దేశం అని మహమ్మద్ రఫీ తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు కందుకూరి విజయ్ కుమార్, కలువల శ్రీనివాస్, పోషాల సతీష్, గట్ల శరత్ కుమార్, దార భాస్కర్, పరంకుశ శ్రవణ్ కుమార్, తౌటం శ్రవణ్ కుమార్ గార్లు పాల్గొన్నారు.

# హనుమకొండ సాఫీగా గ్రామాలకు తాగునీటి సరఫరా

- హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి
- శాయంపేట మండలం జోగంపల్లిలోని మిషన్ భగీరథ నీటి శుద్ధీకరణ ప్లాంటును పరిశీలించిన కలెక్టర్

మన మీ వార్త సెప్టెంబర్ 05 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.





శాయంపేట మండలంలోని గ్రామాలకు తాగునీటి సరఫరాలో ఎక్కడ కూడా సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అధికారులను ఆదేశించారు.

శనివారం హనుమకొండ జిల్లా శాయంపేట మండలం జోగంపల్లిలోని మిషన్ భగీరథ తాగునీటి శుద్ధీకరణ ప్లాంట్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.

ఈ సందర్భంగా రా వాటర్ ఎక్కడినుండి వస్తుందని, నీటి సరఫరా పరిస్థితి ఎలా ఉందని, పంపుల పనితీరు, క్లోరినేషన్, ఇన్‌ట్రా డిస్ట్రిబ్యూషన్ వ్యవస్థ, పంపింగ్ తీరు తదితర అంశాలను సంబంధిత అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

శాయంపేట మండలంలోని 26 గ్రామాలకు రోజుకు ప్రస్తుతం సుమారు 5.35 ఎమ్ఎల్డీ నీటిని సరఫరా చేస్తున్నట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు.

నీటి సరఫరా కోసం ఏర్పాటు చేసిన అన్ని పంపులు పని చేసే స్థితిలో ఉన్నాయా, ఏదైనా సాంకేతిక సమస్య తలెత్తినప్పుడు వెంటనే వినియోగించేందుకు స్టాండ్‌బై పంపులు, ప్రత్యామ్నాయ పరికరాలు అందుబాటులో ఉన్నాయా అని కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు సురక్షితమైన తాగునీరు నిరంతరాయంగా అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

నీటి సరఫరా వ్యవస్థలో ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వాటిని వెంటనే గుర్తించి పరిష్కరించాలని, ప్రత్యామ్నాయ నీటి వనరులు, అదనంగా పరికరాలను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంచాలని సూచించారు.ప్రజలకు తాగునీటి విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని పేర్కొన్నారు.

అదేవిధంగా పరకాల లోని చలి వాగు కు సంబంధించిన చెక్ డ్యామ్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. చెక్ డ్యామ్ ద్వారా వరద నీరు సాఫీగా వెళ్లే విధంగా చేపట్టనున్న మరమ్మతు పనుల గురించిన వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.



ఈ సందర్భంగా మిషన్ భగీరథ ఇంట్రా ఆర్డబ్ల్యూఎస్ ఈఈ గాయత్రి, వాటర్ గ్రిడ్ ఈఈ సురేందర్, సాగునీటిపారుదల శాఖ ఈఈ సునీత, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నిమజ్జన ప్రదేశాల్లో అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలి

- భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి:
- జిడబ్ల్యూఎంసి కమిషనర్ వెంకన్న

మన మీ వార్త సెప్టెంబర్ 05 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.





నిమజ్జన ప్రదేశాల్లో అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని జిడబ్ల్యూఎంసి కమిషనర్ టి. వెంకన్న అధికారులను ఆదేశించారు. వినాయక నవరాత్రి ఉత్సవాల అనంతరం నిర్వహించనున్న వినాయక విగ్రహాల నిమజ్జన కార్యక్రమాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రేటర్ వరంగల్ నగరపాలక సంస్థ పరిధిలోని నిమజ్జన ప్రదేశాల్లో చేపట్టాల్సిన ఏర్పాట్లను శనివారం క్షేత్రస్థాయిలో ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఉర్సుగుట్ట చెరువు, బంధం చెరువు, నిమజ్జన పాయింట్లను ఇంజనీరింగ్ శానిటేషన్ అధికారులతో కలిసి కమిషనర్ సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. నిమజ్జన కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు, ప్రజలు తరలివచ్చే అవకాశం ఉన్నందున ఆయా ప్రాంతాల్లో ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు ప్రణాళికతో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

నిమజ్జన ప్రదేశాలకు వెళ్లే ప్రధాన రహదారులు, అంతర్గత రహదారులను పరిశీలించి, అవసరమైన చోట్ల రోడ్డు మరమ్మతులు, గుంతల పూడ్చివేత, రహదారుల చదును, లైటింగ్, చెరువులలో గుర్రపు డెక్క తొలగింపు, పూడికతీత వంటి పనులను వెంటనే పూర్తి చేసి ఈనెల 14వ తేదీలోగా సిద్ధంగా ఉండాలని సూచించారు. నిమజ్జన సమయంలో వాహనాల రాకపోకలు అధికంగా ఉండే అవకాశం ఉన్నందున రహదారులు సౌకర్యవంతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

అదేవిధంగా నిమజ్జన ప్రదేశాల పరిసరాల్లో పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని కమిషనర్ సూచించారు. చెత్తాచెదారం పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు శుభ్రపరిచేలా చర్యలు చేపట్టాలని, నిమజ్జనానికి ముందు మరియు అనంతరం పారిశుధ్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. నిమజ్జన ప్రదేశాల్లో భక్తులు, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను ముందుగానే ఏర్పాటు చేయాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కమిషనర్ వెంకన్న స్పష్టం చేశారు. నిమజ్జన ప్రదేశాలకు సంబంధించిన పనుల్లో ఎలాంటి జాప్యం ఉండకూడదని, నిర్దేశించిన సమయంలోగా అన్ని పనులను పూర్తి చేసి సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా, సాఫీగా జరిగేలా నగరపాలక సంస్థ పరిధిలోని సంబంధిత విభాగాలు సమన్వయంతో పనిచేయాలని, క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను వెంటనే గుర్తించి పరిష్కరించాలని కమిషనర్ సూచించారు. ముఖ్యంగా భక్తులు నిమజ్జన ప్రదేశాలకు చేరుకునే సమయంలో, తిరిగి వెళ్లే సమయంలో కూడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని తెలిపారు. ప్రజలు, భక్తుల సౌకర్యం మరియు నగర పరిశుభ్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ నిమజ్జన కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లన్నీ సకాలంలో, సమర్థవంతంగా పూర్తి చేయాలని కమిషనర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ క్షేత్రస్థాయి పరిశీలనలో సూపరింటెండెంట్ ఇంజనీర్ రాజ్‌కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు మహేందర్, సంతోష్ బాబు, రవికుమార్, మాధవి, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీకి రాని కేసీఆర్ రాజీనామా చేయాలి..!

- వజ్రేష్‌యాదవ్, పరమేశ్వర్‌రెడ్డి డిమాండ్
- ఈసీఐఎల్‌లో కాంగ్రెస్ పార్టీ భారీ నిరసన ధర్నా

కాప్రా, సెప్టెంబర్ 5: (వార్త ప్రతినిధి)





అసెంబ్లీకి రాని కేసీఆర్ వెంటనే రాజీనామా చేయాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్‌యాదవ్, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ బాధ్యుడు మందుముల పరమేశ్వర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ప్రధాన ప్రతిపక్ష నేతగా కేసీఆర్ పూర్తిగా విఫలమయ్యారని వారు ఆరోపించారు. శాసనసభకు రాకుండా, ప్రజల సమస్యలపై మాట్లాడకుండా ఫామ్‌హౌస్‌కే పరిమితమైన కేసీఆర్‌తో ఎవరికీ కూడా ప్రయోజనం లేకుండా పోయిందన్నారు.

కేసీఆర్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1 నుంచి 5 వరకు రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలను చేపట్టాలని సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు శనివారం ఈసీఐఎల్ చౌరస్తాలో భారీ నిరసన ధర్నా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా తోటకూర వజ్రేష్‌యాదవ్, మందుముల పరమేశ్వర్‌రెడ్డి విచ్చేసి మాట్లాడారు.

కేసీఆర్‌కు ప్రతిపక్ష నేత హోదాలో జీతభత్యాల కోసం రూ.1.24 కోట్లు, భద్రత, బుల్లెట్ ప్రూఫ్ వాహనాలు, ఇతర వసతుల కోసం మరో రూ. 21 కోట్లకు పైగా ప్రజాధనం ఖర్చు అవుతుందని ఈ సందర్భంగా తోటకూర వజ్రేష్‌యాదవ్, మందుముల పరమేశ్వర్‌రెడ్డి తెలిపారు. ప్రజాధనంతో ఫామ్ హౌస్‌కు పరిమితమైన కేసీఆర్‌కు ప్రధాన ప్రతిపక్ష నేతగా కొనసాగే అర్హత లేదన్నారు.

**రేపటి నిరసన సభకు భారీగా తరలి రండి..**

ఇదే డిమాండ్ తో ఈనెల 6న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద జరిగే నిరసన సభను జయప్రదం చేయాలని ఈ సందర్భంగా తోటకూర వజ్రేష్‌యాదవ్, మందుముల పరమేశ్వర్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం ఇందిరా పార్కు వద్ద జరిగే నిరసన సభకు ఉప్పల్ నియోజకవర్గం నుంచి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తరలి రావాలన్నారు.

కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ,మాజీ కార్పొరేటర్లు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు,ఎస్ సి సెల్,బీసీ సెల్,మైనారిటీ ,మహిళా కాంగ్రెస్,యూత్ కాంగ్రెస్,NSUI నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు .

## ప్రభుత్వ పాఠశాలకు ఫ్లెమింగ్ పరిశ్రమ డెస్క్ బెంచీలు అందజేత



శివ్వంపేట మీ వార్త ప్రతినిధి సెప్టెంబర్ (5):



మండల పరిధిలోని పెద్దగొట్టిముక్ల జెడ్పీహెచ్ఎస్ పాఠశాలకు ఫ్లెమింగ్ పరిశ్రమ యాజమాన్యం రూ.4 లక్షల విలువైన 60 డెస్క్ బెంచీలను అందజేసింది. శనివారం కంపెనీ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ రామ్‌కుమార్,హెచ్ఆర్ రాజేందర్‌లు సర్పంచ్ ఎం.నవీన్‌తో కలిసి పాఠశాల యాజమాన్యానికి డెస్క్ బెంచీలను అప్పగించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నవీన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలకు పరిశ్రమల యాజమాన్యాలు సహకారం అందించడం అభినందనీయమన్నారు. విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రతి ఒక్కరూ తమవంతు సహకారం అందించాలని కోరారు.కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్,ఉపసర్పంచ్ అల్లాడి ఆంజనేయులు, పాఠశాల హెచ్ఎం సురేష్, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం మానస, ఉపాధ్యాయులు శ్రీ హర్ష,వార్డు సభ్యులు అల్లాడి వీరేశం, బేరి సాయికుమార్, కాళ్ల హరీష్‌తో పాటు నాయకులు, ఉపాధ్యాయులు,గ్రామ యువకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

printed by SHIVA D , published by SHIVA D and owned by SHIVA PRASAD , printed at Rathna graphics offset printers, 2-3-703/7, Tirumala nagar colony ,Ambeerpet, police line hyd-500013 TS.
published at door no: 5-12, badyathand, Noothanakal mandal, thallasingaram, suryapet- 508221 TS, editor: SHIVA PRASAD. gmail : mivartanews@gmail.com, cell : 9515342857, TGBIL/25/A0512

## 22ఏ ల్యాండ్ ఇష్యూ కాంగ్రెస్ మెడలు వంచే వరకు పోరాటం..: అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



(మన మీ వార్త న్యూస్ : సెప్టెంబర్ 05, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-

రాష్ట్రంలోని రైతులు, అమాయకుల భూములను రాష్ట్ర ప్రభుత్వం 22 ఏ నిషేధిత జాబితాలో చేర్చి ఇబ్బందులకు గురి చేయడం సిగ్గుచేటని అర్బన్ ఎమ్మెల్యే ధన్?పాల్ సూర్యనారాయణ మండిపడ్డారు. శనివారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు, బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి నేతృత్వంలో హైదరాబాద్?లోని ఇందిరా పార్క్ వద్ద చేపట్టిన దీక్షకు ఇందూరు నుంచి భారీగా తరలివెళ్లారు.

**22A ల్యాండ్ ఇష్యూ అమాయక ప్రజలతో ఆటలా..?**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ మెడలు వంచే వరకు తమ పోరాటం కొనసాగుతుందన్నారు. అమాయక ప్రజల భూములతో చెలగాటం ఆడుతున్న ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తూ ప్రజలను మోసం చేస్తుందన్నారు. ప్రభుత్వ భూములను కాపాడాలని 22 ఏ చట్టం చెబితే.. ఈ ప్రభుత్వం మాత్రం రైతుల భూములను నిషేధిత జాబితాలో చేర్చి ఇబ్బందులకు గురిచేస్తున్నారు. అంతకుముందు దీక్షకు వెళ్లే వాహనాలకు ఇందలవాయి టోల్గేట్ వద్ద జెండా ఊపి ప్రారంభించారు.

## నీట్‌లో సత్తా చాటిన మహతికి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అభినందనలు

- ఆల్ ఇండియా ర్యాంక్ 3759, తెలంగాణ స్టేట్ ర్యాంక్ 117





బీరప్ప గడ్డ, సెప్టెంబర్ 5 ( మన మీ వార్త):

బీరప్పగడ్డ డివిజన్‌లోని కళ్యాణపురి కాలనీకి చెందిన మహతి షిరాల్కర్ నీట్ (చీజుజు)లో ప్రతిభ కనబరిచి ఆల్ ఇండియా ర్యాంక్ 3759, తెలంగాణ స్టేట్ ర్యాంక్ 117 సాధించిన సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆమెను అభినందించారు.మహతి షిరాల్కర్ అమిత్, లలిత దంపతుల కుమార్తె. నీట్‌లో 99.08 పర్సంటైల్ సాధించడం పట్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. మహతి కష్టపడి సాధించిన ఈ విజయం అభినందనీయమని, ఆమె పట్టుదలకు ఇది ప్రతిఫలమని పేర్కొన్నారు. రాష్ట్ర నాయకుడు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్‌తో కలిసి కళ్యాణపురిలోని మహతి నివాసానికి వెళ్లిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆమెను శాలువాతో సత్కరించి అభినందించారు. అలాగే మహతి తల్లిదండ్రులను కూడా అభినందించారు. మహతి ఉన్నత విద్యకు సంబంధించిన ఫీజు మొత్తాన్ని తానే భరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఆమె భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళ్యాణపురి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు టి.ఆర్. వికాస్, జి.ఎస్. గణేష్ కుమార్, జె.ఎస్. ప్రదీప్, సి.ఎస్. మాధవి రెడ్డి, ఏ.ఎస్.ఎన్. మూర్తి, శ్వేత, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## జీజీహెచ్ లో కలకలం.. బాలుడి కిడ్నాప్

(మన మీ వార్త న్యూస్) : సెప్టెంబర్ 05, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి) :-



నిజామాబాద్ నగరంలోని జీజీహెచ్ వివాదాలకు కేంద్ర బిందువుగా మారుతోంది. కొన్నినెలల క్రితం నవజాత మృతదేహం డ్రైనేజీలో లభ్యం కావడం జిల్లావ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. తాజాగా ఆస్పత్రికి అనుబంధంగా ఉన్న మాతాశిశు ఆస్పత్రిలో బాలుడి కిడ్నాప్? ఉదంతం కలకలం రేపుతోంది.

**ఆస్పత్రిలో ఆడుకుంటుండగా..**

స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. బాల్కొండ మండలంలోని నాగపూర్? గ్రామానికి చెందిన భార్యాభర్తలు తమ ఇద్దరి పిల్లలతో జీజీహెచ్?కు అనుబంధంగా ఉన్న మాతశిశు ఆస్పత్రికి వచ్చారు. తల్లిదండ్రులు ఇద్దరు ఆస్పత్రిలో చికిత్స నిమిత్తం వైద్యులతో మాట్లాడుతుండగా.. ఇద్దరు బాలురు ఆస్పత్రి ఆవరణలో ఆడుకుంటున్నారు. అయితే ఇద్దరిలో రెండున్నరేళ్ల చిన్నబాలుడిని ఓ మహిళ తీసుకెళ్లినట్లుగా అనుమానిస్తున్నారు. బాలుడి మిస్? అయ్యాడనే సమాచారం తెలుసుకున్న తల్లిదండ్రులు వెంటనే 112కు కాల్? చేశారు. వెంటనే స్పందించిన పోలీసులు ఈ ఘటనపై విచారణ చేస్తున్నారు.

# గణేష్ ఉత్సవాలకు భారీగా ఏర్పాట్లు చేయండి







---అధికారులను కోరిన మాజీ కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి

ఉప్పల్,సెప్టెంబర్ 5 ( మన మీ వార్త)

గణేష్ ఉత్సవాలకు భారీగా ఏర్పాట్లను చేయాలని ఉప్పల్ మాజీ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి అధికారులను కోరారు .ఉప్పల్ లోని నల్ల చెరువు సమీపంలోని గణేష్ నిమజ్జన కొలనును శనివారం మాజీ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి ,మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించారు.భక్తులకు ఉత్సవాల, నిమజ్జన సమయంలో ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండేలా ఏర్పాట్లను చేయాలని ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో ఏ.ఈ.రాజ్ కుమార్ ,డిఈ వెన్నెల గౌడ్ ,సల్లా ప్రభాకర్ రెడ్డి,బర్ల కృష్ణ. పీరంబి,పేరమ్మ టునా మహారాణ. గార్లపల్లి శివప్రసాద్. సింగారం గురుమూర్తి. పెంచలమ్మ,చిన్న ఎర్రమా,భవాని,కాశిం,చెరుకు శ్రవణ్ గౌడ్. కరుణాకర్ గుప్త, భీమేష్,తెలకల రాజు రెడ్డి, రామ్ రెడ్డి, సతీష్, ఐలయ్య, రాము, కార్తీక్, రవి,దుర్గారెడ్డి, నరేష్ యాదవ్, రాము యాదవ్,ఉపేందర్ యాదవ్,నంగి శ్రీనివాస్, విజేందర్ రాజు,విజయ్ కుమార్,సతీష్,నాయబ్,రసూల్ తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీకి రాని కేసీఆర్ రాజీనామాచేయాలి..

- వజ్రేష్‌యాదవ్, పరమేశ్వర్‌రెడ్డి డిమాండ్
- ఈసీఐఎల్‌లో కాంగ్రెస్ పార్టీ భారీ నిరసన ధర్నా

ఉప్పల్, సెప్టెంబర్ 5 ( మన మీ వార్త):

అసెంబ్లీకి రాని కేసీఆర్ వెంటనే రాజీనామా చేయాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్‌యాదవ్, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ బాధ్యుడు మందుముల పరమేశ్వర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ప్రధాన ప్రతిపక్ష నేతగా కేసీఆర్ పూర్తిగా విఫలమయ్యారని వారు ఆరోపించారు. శాసనసభకు రాకుండా, ప్రజల సమస్యలపై మాట్లాడకుండా ఫామ్‌హౌస్‌కే పరిమితమైన కేసీఆర్‌తో ఎవరికీ కూడా ప్రయోజనం లేకుండా పోయిందన్నారు.కేసీఆర్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1 నుంచి 5 వరకు రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలను చేపట్టాలని సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు శనివారం ఈసీఐఎల్ చౌరస్తాలో భారీ నిరసన ధర్నా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా తోటకూర వజ్రేష్‌యాదవ్, మందుముల పరమేశ్వర్‌రెడ్డి విచ్చేసి మాట్లాడారు.కేసీఆర్‌కు ప్రతిపక్ష నేత హోదాలో జీతభత్యాల కోసం రూ.1.24 కోట్లు, భద్రత, బుల్లెట్ ప్రూఫ్ వాహనాలు, ఇతర వసతుల కోసం మరో రూ. 21 కోట్లకు పైగా ప్రజాధనం ఖర్చు అవుతుందని ఈ సందర్భంగా తోటకూర వజ్రేష్‌యాదవ్, మందుముల పరమేశ్వర్‌రెడ్డి తెలిపారు. ప్రజాధనంతో ఫామ్ హౌస్‌కు పరిమితమైన కేసీఆర్‌కు ప్రధాన ప్రతిపక్ష నేతగా కొనసాగే అర్హత లేదన్నారు.



**- రేపటి నిరసన సభకు భారీగా తరలి రండి..**

ఇదే డిమాండ్ తో ఈనెల 6న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద జరిగే నిరసన సభను జయప్రదం చేయాలని ఈ సందర్భంగా తోటకూర వజ్రేష్‌యాదవ్, మందుముల పరమేశ్వర్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం ఇందిరా పార్కు వద్ద జరిగే నిరసన సభకు ఉప్పల్ నియోజకవర్గం నుంచి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తరలి రావాలన్నారు.కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ,మాజీ కార్పొరేటర్లు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు,ఎస్ సి సెల్,బీసీ సెల్,మైనారిటీగా,మహిళా కాంగ్రెస్,యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# జ్ఞానజ్యోతిని పంచిన గురువులకు ఘన సన్మానం

- హరివరాసనం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 'గురుకృపాకరం--2026'

రామంతపూర్, సెప్టెంబర్ 5 ( మన మీ వార్త):

విద్యార్థుల జీవితాల్లో జ్ఞానజ్యోతిని వెలిగిస్తూ, వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులను గౌరవిస్తూ హరివరాసనం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 'గురుకృపాకరం--2026' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం రామంతపూర్‌లోని ప్రభుత్వ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రాథమిక, ఉన్నత పాఠశాల విభాగాల్లో ఎన్నో సంవత్సరాలుగా విద్యారంగానికి సేవలందిస్తున్న సీనియర్ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ప్రాథమిక పాఠశాల విభాగంలో హెడ్‌మిస్ట్రెస్ డి. రేణుకతో పాటు బి. శాంతాదేవి, బి. నాగజ్యోతి సన్మానం అందుకున్నారు. హైస్కూల్ విభాగంలో హెడ్‌మిస్ట్రెస్ జె. లతతో పాటు డి. నాగరాజు, అక్బర్, వై. సురేంద్రాచార్య, అనితా రెడ్డి, కిరణ్ జ్యోతి, సుజాతా జోషిలను సత్కరించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయుల నిస్వార్థ సేవలను ప్రత్యేకంగా స్మరించారు.





"ఉపాధ్యాయుడు కేవలం ఉద్యోగం చేసే వ్యక్తి కాదు.. ఒక తరాన్ని తీర్చిదిద్దే శక్తి" అని నిర్వాహకులు పేర్కొన్నారు. విద్యార్థులకు పాఠ్యాంశాల జ్ఞానంతో పాటు జీవితాన్ని ఎదుర్కొనే ఆత్మవిశ్వాసం, విలువలు, సామాజిక బాధ్యతలను నేర్పడంలో గురువుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు.
హైదరాబాద్ రామంతపూర్ రీజినల్ డైరెక్టర్ కె.పి. శాంత నాయకత్వంలో ఈ కార్యక్రమం నిర్వహించగా, హరివరాసనం చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు. గురువులను సన్మానించడం ద్వారా సమాజంలో గురుభక్తి, కృతజ్ఞత, సేవాభావం వంటి విలువలను చాటిచెప్పడమే 'గురుకృపాకరం--2026' ప్రధాన ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు. జ్ఞానాన్ని పంచే గురువులు పదవీ విరమణ చేసినా, వారు అందించిన జ్ఞానం తరతరాలకు వెలుగునిస్తూనే ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బుర్ర మహేందర్, ఉపాధ్యక్షురాలు ఎం రాజమణి, ఉపాధ్యక్షులు బి. పున్నగిరి, కార్యదర్శి హరిశంకర్, కోశాధికారి బి. నరసింహ, ఆర్గనైజింగ్ సెక్రెటరీ మణి కార్యవర్గ సభ్యులు కే రమాదేవి, ఎం సుబ్బారావు, లక్ష్మణ్, లీగల్ అడ్వైజర్ కొండ్రాన్ పల్లి గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీ కోదండరాం జన్మదినం సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు

హైదరాబాద్, సెప్టెంబర్ 5 ( మన మీ వార్త):

తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు, శాసనమండలి సభ్యుడు ప్రొఫెసర్ ఎం. కోదండరాం జన్మదినం సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు.అడిక్మెట్‌లోని ఆంజనేయస్వామి దేవాలయంలో అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు, తెలంగాణ జన సమితి నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కోదండరాంను శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.జమిస్తాన్‌పూర్ ప్రభుత్వ పాఠశాలలో 9, 10వ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు, పెన్నులను కోదండరాం చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, విద్య జీవితంలో అత్యంత ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని అన్నారు. గత ఏడాది ఈ పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించిన విధంగానే, రానున్న విద్యా సంవత్సరంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను సాధించాలని ఆకాంక్షించారు.
పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భవాని మాట్లాడుతూ, కోదండరాం వంటి ప్రముఖ వ్యక్తి తమ పాఠశాలకు రావడం అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. ఆయన స్ఫూర్తితో విద్యార్థులకు మరింత నాణ్యమైన విద్య, సేవలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు.తెలంగాణ జన సమితి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎం. నరసయ్య మాట్లాడుతూ, కోదండరాం జన్మదినాన్ని పురస్కరించుకుని పలు సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో జన సమితి నగర ఉపాధ్యక్షుడు పి. జయపాల్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు కాకునూరి సుధాకర్, బీసీ సెల్ అధ్యక్షుడు జస్వంత్, ఆలయ కమిటీ నిర్వాహకులు తిరుమల, నాయకులు నాగభూషణం, పిల్లి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.







**- గాంధీనగర్‌లో కేక్ కటింగ్, పండ్ల పంపిణీ**

కోదండరాం జన్మదినం సందర్భంగా గాంధీనగర్ డివిజన్ అశోక్‌నగర్ లేబర్ అడ్డాలో కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించి, వృద్ధులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి ముషీరాబాద్ క్యాలెండర్ మెరుగు శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షుడు రవీందర్ యాదవ్, నాయకులు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# డీఎఫ్ఓకు ఘన స్వాగతం!

- అటవీ సంరక్షణకు ఇక మరింత పదును!
- వనపర్తి--జోగులాంబ గద్వాల జిల్లాల డీఎఫ్ఓ గా వల్లాల రామ్ మోహన్ బాధ్యతల స్వీకరణ
- అడవుల రక్షణే ప్రధాన లక్ష్యం... సమన్వయంతో పనిచేయాలి
- అటవీ భూముల పరిరక్షణ, వన్యప్రాణుల సంరక్షణపై ప్రత్యేక దృష్టి
- కొత్త డీఎఫ్ఓకు పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికిన అధికారులు, సిబ్బంది .

ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో సెప్టెంబర్ 05 మీ వార్త

వనపర్తి--జోగులాంబ గద్వాల జిల్లాల జిల్లా అటవీ అధికారి (డిఎఫ్ఓ )గా వల్లాల రామ్ మోహన్, ఏసిఎఫ్ అదనపు బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా అటవీ శాఖకు చెందిన అధికారులు, సిబ్బంది ఆయనకు ఘనంగా స్వాగతం పలికి, శుభాకాంక్షలు తెలిపారు.ఇంతకుముందు డిఎఫ్ఓ గా అదనపు బాధ్యతలు నిర్వహించిన రేవంత్ చంద్ర, ఐఎఫ్ఎస్ నుంచి వల్లాల రామ్ మోహన్ అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు.

**కొత్త బాధ్యతలు, కొత్త లక్ష్యాలు...**

జిల్లా అటవీ శాఖకు సంబంధించిన అధికారులు, సిబ్బంది రామ్ మోహన్‌ను సాదరంగా స్వాగతించారు. అనంతరం జిల్లాలో అటవీ శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న వివిధ కార్యక్రమాలపై అధికారులు ఆయనకు వివరించారు.అటవీ సంరక్షణ, వన్యప్రాణుల పరిరక్షణ, పర్యావరణ పరిరక్షణ, అటవీ అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ ప్రాధాన్యతా పథకాల అమలు తదితర అంశాలపై శాఖాపరమైన వివరాలను ఆయన తెలుసుకున్నారు.





**అడవుల రక్షణలో రాజీ వద్దు...**

బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా జిల్లాలో అటవీ సంరక్షణను మరింత పటిష్టం చేయాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ ప్రాధాన్యతా కార్యక్రమాలను సమర్ధవంతంగా అమలు చేయడంతో పాటు, అటవీ సంపదను కాపాడేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు.అటవీ ప్రాంతాల పరిరక్షణతో పాటు అటవీ భూముల రక్షణ, అక్రమ కార్యకలాపాల నియంత్రణ, వన్యప్రాణుల సంరక్షణ, పచ్చదనం పెంపు, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా అధికారులు పేర్కొన్నారు.

**అక్రమాలపై నిఘా పెంచేనా...?**

రెండు జిల్లాల పరిధిలో అటవీ శాఖకు సంబంధించిన విస్తృత బాధ్యతలు ఉన్న నేపథ్యంలో అటవీ భూముల ఆక్రమణలు, అక్రమ చెట్ల నరికివేత, అటవీ సంపద తరలింపు, అక్రమ రవాణా, వన్యప్రాణుల సంరక్షణ వంటి అంశాలపై కొత్త డిఎఫ్ఓ ఎలాంటి చర్యలు చేపడతారన్నది ఆసక్తికరంగా మారింది.అటవీ ప్రాంతాలపై క్షేత్రస్థాయి పర్యవేక్షణ పెంచడంతో పాటు, సిబ్బందిని మరింత చురుగ్గా పనిచేయించే దిశగా చర్యలు తీసుకుంటే అటవీ సంరక్షణ మరింత బలోపేతం కానుంది.

**రెండు జిల్లాలపై ప్రత్యేక దృష్టి డిఎఫ్ఓ...**

వనపర్తి--జోగులాంబ గద్వాల జిల్లాల పరిధిలో అటవీ సంరక్షణకు సంబంధించి ఉన్న సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి, వాటికి పరిష్కార మార్గాలు చూపడం కొత్త డిఎఫ్ఓ కు కీలక బాధ్యతగా మారనుంది.ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా అటవీ అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడంతో పాటు, పర్యావరణ పరిరక్షణకు ప్రజల భాగస్వామ్యాన్ని పెంచేలా కార్యక్రమాలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు.జిల్లా అటవీ అధికారిగా వల్లాల రామ్ మోహన్, ఏసిఎఫ్ బాధ్యతలు స్వీకరించిన విషయాన్ని అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ బోనమోని ప్రభాకర్ అధికారికంగా వెల్లడించారు....

# కాంగ్రెస్ వైఫల్యాలపై బీఆర్ఎస్ భారీ బైక్ ర్యాలీ

(మన మీ వార్త న్యూస్) : సెప్టెంబర్ 05, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-

కాంగ్రెస్ వైఫల్యాలను నిరసిస్తూ నిజామాబాద్ నగరంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ చేపట్టారు. మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా నేతృత్వంలో ఈ ర్యాలీ నిర్వహించారు.

**పోరాటం ఉధృతం చేస్తాం**

పాత కలెక్టర్ గ్రౌండ్ నుంచి ప్రారంభమైన ఈ బైక్ ర్యాలీ ఫులాంగ్ ఎక్స్ రోడ్, వర్ని ఎక్స్ రోడ్, ఖిల్లా ఎక్స్ రోడ్, పవన్ టాకీస్ రోడ్, నెహ్రూ పార్క్, బస్టాండ్? మీదుగా సాగి పాత కలెక్టర్ గ్రౌండ్ వద్ద ముగిసింది. బిగాల గణేష్? గుప్తా మాట్లాడుతూ.. బీఆర్?ఎస్? ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై పోరాటం మరింత ఉధృతం చేస్తామన్నారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు.

**ఆరు గ్యారంటీల పేరుతో మోసం..**





కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు ఆరు గ్యారెంటీలు, 420 హామీలిచ్చి ప్రజలను తీవ్రంగా మోసం చేసిందని బిగాల మండిపడ్డారు. కాంగ్రెస్ పాలన అట్టర్ ఫ్లాప్‌గా మారిందని, ప్రజా సమస్యలు రోజురోజుకూ పెరుగుతున్నాయని విమర్శించారు. ఏ ప్రభుత్వానికైనా సర్దుబాటు చేసుకునేందుకు కొంత సమయం ఇవ్వాలనే ఉద్దేశంతో కేసీఆర్ వేచి చూశారని, అయితే ప్రజా సమస్యలు తీవ్రమవుతుండటంతో పోరాట బాట పట్టక తప్పలేదన్నారు. మహిళలు, రైతులు, నిరుద్యోగుల తరపున బీఆర్ఎస్ రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తోందని స్పష్టం చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, జాబ్ క్యాలెండర్, యూత్ డిక్లరేషన్ వంటి హామీల అమలులో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, నిరుద్యోగ యువతకు వెంటనే స్పష్టమైన భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ దండు నీతు కిరణ్ శేఖర్, నగర అధ్యక్షుడు సిర్ప రాజు, నుడా మాజీ ఛైర్మన్ ప్రభాకర్ రెడ్డి, సత్య ప్రకాష్, సుజిత్ సింగ్, గాండ్ల లింగం, చింతకాయల రాజు, నవీద్ ఇక్బాల్, జగత్ రెడ్డి పాల్గొన్నారు.

# 100 బస్తాల బియ్యం లెక్క తేలేదెప్పుడు?

- పానుగల్ పౌర సరఫరాల గోదాంలో భారీ తేడాల ఆరోపణలు
- తనిఖీలు చేయరా...మరి చర్యలు ఎప్పుడు ?"
- మే, జూన్, జూలై లెక్కల్లో అనుమానాలు.. ఆగస్టు సరఫరాపైనా ఆరోపణలు
- గోదాం నుంచి రేషన్ షాపుల దాకా సమగ్ర విచారణకు ప్రజల డిమాండ్

ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో సెప్టెంబర్ 05 మీ వార్త

వనపర్తి జిల్లా,పానుగల్ :పేదల కడుపు నింపాల్సిన ప్రభుత్వ బియ్యం నిల్వల విషయంలో పానుగల్ పౌర సరఫరాల గోదాంపై అనుమానాల మబ్బులు కమ్ముకున్నాయి. మే, జూన్, జూలై మూడు నెలల బియ్యం సరఫరాలో సుమారు 100 బస్తాల మేర తేడా ఉన్నట్లు ఆరోపణలు రావడం మండలంలో చర్చనీయాంశంగా మారింది.ఇప్పటికే ఈ వ్యవహారంపై అధికారుల దృష్టికి ఫిర్యాదులు వెళ్లినట్లు స్థానికులు చెబుతున్నారు. అధికారులు తనిఖీలు నిర్వహించినప్పటికీ.. అసలు లెక్క తేలిందా? బాధ్యులెవరో తేల్చారా? చర్యలు ఎందుకు తీసుకోలేదు?" అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

**బియ్యం ఎక్కడ తగ్గింది...?**

గోదాంలోకి వచ్చిన బియ్యం ఎంత? రేషన్ దుకాణాలకు కేటాయించినది ఎంత? వాస్తవంగా తరలించింది ఎంత? ప్రస్తుతం గోదాంలో ఉండాల్సిన నిల్వ ఎంత? భౌతికంగా ఉన్నది ఎంత? అనే లెక్కలు సరిపోల్చితేనే అసలు విషయం బయటపడుతుందని ప్రజలు అంటున్నారు.100 బస్తాల తేడా ఉన్నట్లు ఆరోపణలు నిజమైతే.. ఆ బియ్యం ఎక్కడికి వెళ్లింది?గోదాం వద్దనా? రవాణా సమయంలోనా? రేషన్ దుకాణాలకు తరలించే సమయంలోనా? అనే అంశాలపై సమగ్ర విచారణ జరగాల్సిన అవసరం ఉందని వారు కోరుతున్నారు.

**తనిఖీ అంటే లెక్కలు చూడటమేనా...?**

గతంలో అధికారులు తనిఖీ చేసినప్పటికీ, విచారణ పూర్తిస్థాయిలో జరగలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. కేవలం గోదాంలోని ప్రస్తుత నిల్వలను పరిశీలించడం కాకుండా గత నాలుగు నెలల పూర్తి లావాదేవీలను వెనక్కి తీసి పరిశీలించాల్సిన అవసరం ఉందని వారు చెబుతున్నారు.స్టాక్ రిజిస్టర్లు, డిస్పాచ్ రిజిస్టర్లు, కేటాయింపు వివరాలు, రేషన్ షాపుల ఇండెంట్లు, గోదాం నుంచి బియ్యం తరలించిన వాహనాల వివరాలు, రవాణా రికార్డులు తదితరాలను క్రాస్‌చెక్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

**ఆగస్టు లెక్కలపైనా అనుమానాలే...?**

మే నుంచి జూలై వరకు బియ్యం నిల్వలపై తేడాల ఆరోపణలు వస్తుండగా.. ఆగస్టు నెలలోనూ అవకతవకలు జరుగుతున్నాయంటూ ఆరోపణలు వినిపించడం మరిన్ని అనుమానాలకు తావిస్తోంది.అందుకే ఆగస్టు నెలలో గోదాంలోకి వచ్చిన మొత్తం బియ్యం, రేషన్ షాపులకు పంపిన పరిమాణం, మిగిలిన స్టాక్‌ను అధికారులు తక్షణమే భౌతికంగా లెక్కించి రికార్డులతో సరిపోల్చాలని ప్రజలు కోరుతున్నారు.




**అధికారుల పర్యవేక్షణ ఎక్కడ...?**

మండల పౌర సరఫరాల అధికారి నర్సింహులు విధులకు సక్రమంగా హాజరు కావడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఆయన పర్యవేక్షణ లోపించడంతో గోదాం నిర్వహణపై నియంత్రణ తగ్గిందని వారు అంటున్నారు.అయితే విధులకు హాజరు కావడం లేదన్న ఆరోపణలు, గోదాంలోని అవకతవకలకు ఆయనకు సంబంధం ఉందన్న ఆరోపణలు అధికారికంగా నిర్ధారణ కావాల్సి ఉంది. ఈ అంశంపై హాజరు రిజిస్టర్లు, తనిఖీ రికార్డులు, పర్యవేక్షణ వివరాలను ఉన్నతాధికారులు పరిశీలించి వాస్తవాలను వెల్లడించాలని ప్రజలు కోరుతున్నారు.

**లెక్కలు బయటపెడితే నిజం తేలుతుంది...**

గోదాంలోని బియ్యం నిల్వలపై అనుమానాలు నివృత్తి కావాలంటే అధికారులు పూర్తి స్థాయి స్టాక్ వెరిఫికేషన్ నిర్వహించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.ప్రతి నెల ప్రారంభ నిల్వ, వచ్చిన బియ్యం, కేటాయించిన బియ్యం, రేషన్ షాపులకు పంపిన బియ్యం, మిగిలిన నిల్వలను పట్టిక రూపంలో తయారు చేసి ప్రజలకు వెల్లడించాలని కోరుతున్నారు.ప్రజలకు రావాల్సిన బియ్యంలో ఒక్క బస్తా కూడా పక్కదారి పట్టకూడదు. 100 బస్తాల తేడా ఆరోపణలు వస్తే అసలు లెక్క తేల్చాల్సిందే" అని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

**విజిలెన్స్‌కు ఫిర్యాదు తప్పదా?**

అధికారులు తక్షణమే సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను వెల్లడించకపోతే జిల్లా కలెక్టర్‌తో పాటు రాష్ట్ర విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులను ఆశ్రయిస్తామని మండల ప్రజలు హెచ్చరిస్తున్నారు.గోదాంలోని మే, జూన్, జూలై, ఆగస్టు నాలుగు నెలల రికార్డులను సమగ్రంగా పరిశీలించి.. బియ్యం ఎక్కడి నుంచి వచ్చింది? ఎక్కడికి వెళ్లింది? ఎంత మిగిలింది? ఎంత తేడా వచ్చింది? అనే అంశాలపై స్పష్టమైన నివేదిక ఇవ్వాలని వారు కోరుతున్నారు.

**ప్రజల డిమాండ్ ఇదే...బియ్యం లెక్క తేల్చండి.. బాధ్యులపై చర్యలు తీసుకోండి!"**

నిరుపేదల కోసం ఉద్దేశించిన ప్రజా పంపిణీ వ్యవస్థ బియ్యం విషయంలో ఆరోపణలు రావడం ఆందోళన కలిగించే అంశమని, ఆరోపణలు నిజమైతే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అదే సమయంలో ఆరోపణలు వాస్తవం కాకపోతే రికార్డులు, భౌతిక నిల్వల ఆధారంగా స్పష్టత ఇచ్చి ప్రజల్లో ఉన్న అనుమానాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత కూడా అధికారులపైనే ఉందని వారు పేర్కొంటున్నారు....

## దివంగత ప్రసాద్ సేవలు చిరస్మరణీయం రమణ గౌడ్





శివ్వంపేట మీ వార్త ప్రతినిధి సెప్టెంబర్ (5):

అహర్నిశలు ప్రజల కోసం పరితపించిన నాయకుడిగా దివంగత మాజీ సర్పంచ్ జిన్నారం ప్రసాద్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని ప్రసాద్ చారిటబుల్ ట్రస్ట్, గురుపీఠం వ్యవస్థాపక అధ్యక్షుడు జిన్నారం పెద్దగౌని శివకుమార్ గౌడ్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రమణగౌడ్ అన్నారు.మండల పరిధిలోని గూడూరు గ్రామంలో శనివారం దివంగత ప్రసాద్ 58వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులకు పండ్లు, బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బేగరి నర్సయ్య, మాజీ సర్పంచ్ స్వరాజ్ లక్ష్మి, శ్రీనివాస్ గౌడ్,ఉప సర్పంచ్ కొత్తపేట వెంకటేష్, ప్రసాద్ అభిమానులు పాల్గొన్నారు.దివంగత ప్రసాద్ సేవలు చిరస్మరణీయం రమణ గౌడ్ శివ్వంపేట మీ వార్త ప్రతినిధి సెప్టెంబర్ (5):అహర్నిశలు ప్రజల కోసం పరితపించిన నాయకుడిగా దివంగత మాజీ సర్పంచ్ జిన్నారం ప్రసాద్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని ప్రసాద్ చారిటబుల్ ట్రస్ట్, గురుపీఠం వ్యవస్థాపక అధ్యక్షుడు జిన్నారం పెద్దగౌని శివకుమార్ గౌడ్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రమణగౌడ్ అన్నారు.మండల పరిధిలోని గూడూరు గ్రామంలో శనివారం దివంగత ప్రసాద్ 58వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులకు పండ్లు, బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బేగరి నర్సయ్య, మాజీ సర్పంచ్ స్వరాజ్ లక్ష్మి, శ్రీనివాస్ గౌడ్,ఉప సర్పంచ్ కొత్తపేట వెంకటేష్, ప్రసాద్ అభిమానులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కోదండరాం జన్మదిన వేడుకల సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించిన జన సమితి నేతలు





హైదరాబాద్, సెప్టెంబర్ 5 ( మన మీ వార్త):

తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు, శాసనమండలి సభ్యుడు ప్రొఫెసర్ ఎం. కోదండరాం జన్మదిన వేడుకలను పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. గ్రేటర్ హైదరాబాద్ తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ఎం. నరసయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కోదండరాంకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన రక్తదాన శిబిరంలో సుమారు 17 మంది యువకులు రక్తదానం చేసి సేవా దృక్పథాన్ని చాటిచెప్పారు. రక్తదానం చేసిన యువకులకు ప్రొఫెసర్ ఎం. కోదండరాం చేతుల మీదుగా ధ్రువపత్రాలను అందజేశారు. నరసయ్య అధ్యక్షతన జరిగిన సభలో కోదండరాం మాట్లాడుతూ నాయకుల జన్మదిన వేడుకలను కేవలం సంబరాలకే పరిమితం చేయకుండా సేవా కార్యక్రమాలు నిర్వహించి పేదలు, బడుగు వర్గాలకు అండగా నిలవాలని కార్యకర్తలు, అభిమానులకు పిలుపునిచ్చారు. రక్తదాన శిబిరం నిర్వహించిన పార్టీ నాయకులను తెలంగాణ జన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బదురుద్దీన్ అభినందించారు. ఈ సందర్భంగా కోదండరాంను సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన వారిలో నగర ప్రధాన కార్యదర్శి బట్టల రామచందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ అఫ్జల్, బీసీ సెల్ అధ్యక్షుడు జస్వంత్ కుమార్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు సయ్యద్ అలీ, నగర ఉపాధ్యక్షులు జయపాల్ రెడ్డి, లక్ష్మణ్, కోశాధికారి సురేష్, బిగిల్ సెల్ కన్వీనర్ ఇస్మాయిల్, మహిళా జన సమితి నాయకులు పుష్ప, నీలా, సక్కుబాయి, కార్మిక నాయకులు ఆకుల శ్రీనివాస్, జహీర్, బాలరాజు, బలవంత్ రెడ్డి, కృష్ణ, నాయకులు బి. రమేష్, పాషా, సదానంద్, నాగభూషణం, సుధాకర్, జవహర్, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, కార్యాలయ ఇన్‌చార్జి హనుమంత్ రెడ్డి, విద్యార్థి జన సమితి ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ తదితరులు ఉన్నారు. వివిధ జిల్లాల నుంచి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 9వ వార్డులో సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం అందజేసిన కౌన్సిలర్ పూర్ణ చారి

పరకాల ప్రతినిధి మన మీ వార్త

హనంకొండ జిల్లా పరకాల లో జరిగిన సాధారణ సర్వసభ్య సమావేశంలో. పరకాల మున్సిపాలిటీలోని తొమ్మిదవ వార్డులో దామెర చెరువు మత్తడి కాలువ నిర్మాణం మరియు బస్టాండ్ నుండి డిపో వరకు సైడ్ డ్రైనేజీ నిర్మాణం కొరకు, మరియు తొమ్మిదవ వార్డులో గల వివిధ సిసి రోడ్లు మరియు డ్రైనేజీలు కొత్తగా నిర్మించాల్సిందిగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి వినతి పత్రం ఇచ్చి వార్డ్ సమస్యలను తీర్చాలని కోరిన స్థానిక తొమ్మిదవ వార్డ్ కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణాచారిలి,,

## కరెంటు సమస్యను పరిష్కరించి ప్రజల ప్రాణాలను కాపాడాలి

**– అంబేద్కర్ యువజన సంఘంరాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్య**



**చిట్యాల సెప్టెంబర్ 05 మీ వార్త**

జిల్లా మండల గ్రామాలలో రోజురోజుకీ కరెంటు వేళా పాల లేకుండా పోతుందని దాని వలన ప్రజలు మహిళలు గర్భిణీలు బాలింతలు ఇబ్బందులు పడుతున్నారని స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మరియు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సంబంధించిన జిల్లా మండల విద్యుత్ అధికారులు కరెంటు సమస్యను పరిష్కరించి ప్రజల ప్రాణాలు కాపాడాలని అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య కోరారు . చిట్యాల మండల కేంద్రంలో మల్లయ్య మాట్లాడుతూ గత వారం రోజులుగా జిల్లావ్యాప్తంగా అనేక గ్రామాలలో కరెంట్ వేలా పాలా లేకుండా పోతుంది దాని వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాత్రి సమయాల్లో కూడా కరెంటు పోవడం వలన చిన్న పిల్లలు పెద్దలు యువతి యువకులు మహిళలు బాలింతలు గర్భిణీ స్త్రీలు ప్రతి ఒక్కరు అవస్థలు పడుతున్నారు . అసలే వర్షా కాలంలో కరెంట్ పోవడం తో పాములు తేళ్ళు విషపురుగులు ప్రజలను కరుస్తున్నాయని వాటితో పాటు విపరీతమైన దోమలు తట్టుకో లేక పోతున్నామన్నారు. కరెంట్ సరఫరాలో అంతరాయం కలగకుండా చూడాలని ముఖ్యంగా సబ్ స్టేషన్లో ఏదైనా సమస్య ఉంటే మధ్యాహ్నం సరి చేయాలి తప్ప రాత్రి వేళలో కాదన్నారు. వెంటనే సంబంధించిన విద్యుత్ అధికారులు కరెంటు సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని కోరారు.

## ఆధ్యాస్ కలెక్షన్స్ వన్‌గ్రామ్ గోల్డ్ ఎంపోరియం ను ప్రారంభించినమాజీ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్






**ఉప్పల్, సెప్టెంబర్ 5 ( మన మీ వార్త):**

బీరప్పగడ్డ డివిజన్‌లోని రాఘవేంద్ర నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన ఆధ్యాస్ కలెక్షన్స్ వన్‌గ్రామ్ గోల్డ్ ఎంపోరియంను చిలుకనగర్ డివిజన్ మాజీ జీహెచ్ఎంసీ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరై లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ.. గండ్ల మౌనిక, గండ్ల భార్గవి కలిసి వన్‌గ్రామ్ గోల్డ్ ఎంపోరియంను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. భగవంతుని ఆశీస్సులతో వ్యాపారం మంచి అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో మరిన్ని వన్‌గ్రామ్ గోల్డ్ ఎంపోరియంలను ఏర్పాటు చేసి అభివృద్ధి చెందాలని వారిని అభినందించారు. ఉన్నత విద్యను అభ్యసించినప్పటికీ కేవలం ప్రభుత్వ ఉద్యోగాలపైనే ఆధారపడకుండా స్వయం ఉపాధి దిశగా అడుగులు వేస్తూ, వ్యాపార రంగంలో రాణించేందుకు చేస్తున్న ప్రయత్నం, సాహసం అభినందనీయమని పేర్కొన్నారు. వారికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానని భరోసా ఇచ్చారు. మహిళలు స్వయం శక్తితో ఆర్థికంగా ఎదగాలని, ఇందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, ముఖ్యంగా కుటుంబ సభ్యులు మహిళలను ప్రోత్సహించాలని బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బాలిక సదనం నుంచి తమిళనాడుకు దత్తత బాలికను అభినందించిన కలెక్టర్



**మన మీ వార్త సెప్టెంబర్ 05 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.**

**హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్**

ప్రభుత్వ బాలిక సదనం లో రక్షణ సంరక్షణ విద్యా బుద్దులు నేర్చుకొని తన ఇష్టాలకు అనుగుణంగా దత్తతకు ఒప్పుకొని కేంద్ర దత్తత ప్రాధికార సంస్థ ఆదేశాల మేరకు శనివారం రోజున తమిళనాడు రాష్ట్రం సేలం జిల్లా ఉదయాల్పురం కు చెందిన దంపతులకు కలెక్టర్ ఛాంబర్ లో చట్టబద్ధమైన దత్తత అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ చట్టబద్ధమైన దత్తత శ్రేయస్కరమని అన్నారు. కాగా దత్తత ఇవ్వబడిన బాలికతో కలెక్టర్ మాట్లాడి హర్షం వ్యక్తం చేసారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఎం విశ్వజ, బాల రక్షా భవన్ కో ఆర్డినేటర్ సిహెచ్ అవంతి, ప్రభుత్వ బాలికల సదనం సూపరింటెండెంట్ ఎం కల్యాణి, ఈవో ఆశాదేవి, ఇంచార్జి డిసిపివో ఎస్ ప్రవీణ్ కుమార్, సోషల్ వర్కర్ సంగి చైతన్య, తదితరులు పాల్గొన్నారు

## నాచారం నుండి ఉప్పల్ వెళ్లేవారికి ఫ్రీ లెఫ్ట్ ఏర్పాటు చేయండి

**--- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**---హబ్సిగూడ చౌరస్తా వద్ద ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి**

**నాచారం, సెప్టెంబర్ 5 ( మనం మీ వార్త):**

నాచారం మీదుగా ఉప్పల్ వెళ్లే వాహనదారులకు హబ్సిగూడ చౌరస్తా వద్ద తీవ్ర ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతున్నాయని, తక్షణమే అక్కడ ఫ్రీ లెఫ్ట్ ఏర్పాటు చేయాలని ఎం ఎం సి కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డిని కలిసి ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి కోరారు. దనాచారం నుండి ఉప్పల్ మరియు తార్నాక వైపు వెళ్లే వాహనాలు పెద్ద సంఖ్యలో ఉండటంతో, హబ్సిగూడ చౌరస్తా వద్ద సిగ్నల్ పడిన ప్రతిసారి వాహనదారులు సుమారు 10 నుంచి 12 నిమిషాల వరకు వేచి ఉండాల్సి వస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం రద్దీ సమయాల్లో హబ్సిగూడ నుండి హెచ్ఎంటి నగర్ కమాన్ వరకు ట్రాఫిక్ నిలిచిపోయి, వాహనాలు నెమ్మదిగా



కదులుతున్నాయని పేర్కొన్నారు. తార్నాక వైపు వెళ్లే వాహనాలకు సిగ్నల్ ఉండటంతో పాటు, ఉప్పల్ వైపు వెళ్లే వాహనాలకు ప్రత్యేక ఫ్రీ లెఫ్ట్ లేకపోవడం వల్ల ఉప్పల్ వెళ్లే వాహనాలు కూడా సిగ్నల్ కోసం వేచి ఉండాల్సి వస్తోందని తెలిపారు. దీంతో ట్రాఫిక్ రద్దీ మరింత పెరుగుతోందన్నారు.

ఈ సమస్యకు శాశ్వత పరిష్కారంగా హబ్సిగూడ చౌరస్తాలో ఫ్రీ లెఫ్ట్‌కు అడ్డుగా ఉన్న పురాతన భవనాన్ని తొలగించి, రోడ్డును అవసరమైన మేరకు విస్తరించి ఉప్పల్ వైపు వెళ్లే వాహనాలకు ప్రత్యేక ఫ్రీ లెఫ్ట్ ఏర్పాటు చేయాలని ఎంఎంసీ కమిషనర్ శ్రీ వినయ్ కృష్ణారెడ్డి గారిని ఉప్పల్ ఎమ్మెల్యే శ్రీ బండారి లక్ష్మారెడ్డి గారు కోరారు. అదేవిధంగా నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ఫ్రీ లెఫ్ట్‌లు ఆక్రమణలకు గురైనట్లు తమ దృష్టికి వచ్చిందని, అన్ని ఫ్రీ లెఫ్ట్‌లను తక్షణమే పరిశీలించి ఆక్రమణలను తొలగించి, వాహనదారులకు సులభంగా రాకపోకలు సాగించేలా ఫ్రీ లెఫ్ట్‌లను అందుబాటులోకి తీసుకురావాలని ఎమ్మెల్యే కోరారు. ఎమ్మెల్యే విజ్ఞప్తిపై ఎంఎంసీ కమిషనర్ శ్రీ వినయ్ కృష్ణారెడ్డి గారు సానుకూలంగా స్పందిస్తూ, త్వరలోనే నియోజకవర్గంలోని అన్ని ఫ్రీ లెఫ్ట్‌లను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుని వాహనదారుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్, విఠల్ యాదవ్, కట్ట బుచ్చన్న గౌడ్, చంద్రశేఖర్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలయ్యగుట్టపై పోలీసుల పటిష్ట బందోబస్తు







**- శ్రావణమాసం చివరి శనివారం భారీగా తరలివచ్చిన భక్తులు**

**- వృద్ధ భక్తురాలిని మెట్లపై నుంచి కిందికి తీసుకొచ్చిన హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాసులు**

**- అప్రమత్తంగా పోలీసు సిబ్బంది**

**- ప్రశాంతంగా ముగిసిన శ్రావణ శనివారం**

**- భక్తుల భద్రత కోసం ఎస్సై హృషికేష్ స్వయంగా పెట్రోలింగ్**

**ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో సెప్టెంబర్ 05 మీ వార్త**

వనపర్తి రూరల్ : శ్రావణమాసం చివరి శనివారం కావడంతో తిరుమలయ్యగుట్టపై భక్తుల సందడి నెలకొంది. శ్రీ తిరుమల వెంకటేశ్వరస్వామిని దర్శించుకునేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని వనపర్తి జిల్లా ఎస్పీ సునితారెడ్డి ఆదేశాల మేరకు వనపర్తి రూరల్ ఎస్సై హృషికేష్ ఆధ్వర్యంలో పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. అడుగడుగునా పోలీసుల నిఘా, ఆలయ పరిసరాలు, మెట్ల మార్గం, క్యూ లైన్లు, వాహనాల రాకపోకలు, పార్కింగ్ ప్రాంతాల్లో పోలీసులు ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టారు. భక్తుల రద్దీని క్రమబద్ధీకరిస్తూ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించారు.

**ఎస్సై స్వయంగా పెట్రోలింగ్...**

భక్తుల రద్దీని పర్యవేక్షించేందుకు రూరల్ ఎస్సై హృషికేష్ స్వయంగా బందోబస్తు ప్రాంతాల్లో పెట్రోలింగ్ నిర్వహించారు. క్యూ లైన్ల నిర్వహణ, భక్తుల రాకపోకలు, వాహనాల కదలికలు, పార్కింగ్ పరిస్థితులను ఎప్పటికప్పుడు పరిశీలించారు. వృద్ధులు, మహిళలు, చిన్నారుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని సిబ్బందికి సూచించారు.



**వృద్ధ భక్తురాలికి పోలీసు చేయూత...**

విధి నిర్వహణతో పాటు మానవీయతను చాటుకున్నారు పానుగల్ హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాసులు. స్వామివారి దర్శనానికి వచ్చిన ఓ వృద్ధ భక్తురాలు మెట్ల మార్గంలో ఇబ్బందిపడుతుండటాన్ని గమనించిన ఆయన వెంటనే స్పందించారు. వృద్ధురాలికి సహాయం అందిస్తూ మెట్ల మార్గం నుంచి ఆమెను క్షేమంగా కిందికి తీసుకొచ్చారు. అత్యవసర సమయంలో పోలీసు సిబ్బంది చూపిన మానవీయ స్పందనను అక్కడున్న భక్తులు అభినందించారు.

**విధి అంటే సేవ కూడా...**

పోలీసుల విధులు కేవలం శాంతిభద్రతల పరిరక్షణకే పరిమితం కాకుండా. ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడమే తమ బాధ్యత అనే సందేశాన్ని హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాసులు తన చర్యతో చాటిచెప్పారు.

**ప్రశాంతంగా ముగిసిన భక్తుల రద్దీ...**

వేలాది మంది భక్తులు తరలివచ్చినప్పటికీ పోలీసుల సమన్వయం, ముందస్తు భద్రతా చర్యలు, నిరంతర పెట్రోలింగ్, ట్రాఫిక్ నియంత్రణతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా బందోబస్తు కొనసాగింది. శ్రావణమాసం చివరి శనివారం భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దర్శన కార్యక్రమం ప్రశాంతంగా సాగిందని ఎస్సై హృషికేష్ తెలిపారు...

## రూ.15.87 కోట్లతో మూడు హ్యామ్ రోడ్లకు శంకుస్థాపన







**- 19.35 కిలోమీటర్ల మేర రహదారుల నిర్మాణానికి శ్రీకారం**

**- కొల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి రోడ్లే కీలకం**

**- నక్కలబండ స్టేజ్ వద్ద శంకుస్థాపన చేసిన మంత్రులు సీతక్క, జూపల్లి**

**ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో సెప్టెంబర్ 05 మీ వార్త**

నాగర్‌కర్నూల్ జిల్లా : కొల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో రహదారి మౌలిక వసతుల అభివృద్ధికి మరో ముందడుగు పడింది. పెద్దకొత్తపల్లి, వీపనగండ్ల మండలాల్లో రూ.15.87 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న మూడు హ్యామ్ రోడ్డు పనులకు శనివారం నక్కలపల్లి గేట్ వద్ద శంకుస్థాపన చేశారు. పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. అనసూయ (సీతక్క), పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి, జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ తదితరులు కలిసి పనులకు శ్రీకారం చుట్టారు.

**19.35 కిలోమీటర్ల రహదారులు...**

మూడు రహదారుల నిర్మాణం పూర్తయితే పెద్దకొత్తపల్లి, వీపనగండ్ల మండలాల్లోని పలు గ్రామాలకు రాకపోకలు మరింత సులభతరం కానున్నాయి. మొత్తం 19.35 కిలోమీటర్ల మేర రహదారులను రూ.1,586.70 లక్షలు (సుమారు రూ.15.87 కోట్లు) అంచనా వ్యయంతో నిర్మించనున్నారు.



**నక్కలపల్లి--వెంకటచెర్ల రహదారి...**

పెద్దకొత్తపల్లి మండలం బండారపాకుల వద్ద పీడబ్ల్యూడీ రోడ్డు నుంచి జెడ్పీ రోడ్డు వరకు నక్కలపల్లి, వెంకటచెర్ల మీదుగా 6.95 కిలోమీటర్ల మేర రహదారిని నిర్మించనున్నారు. ఇందుకు రూ.569.90 లక్షలు అంచనా వ్యయంగా కేటాయించారు.

**బండపల్లి--జమ్మనాపూర్ రహదారి...**

పెద్దకొత్తపల్లి మండలంలో బండపల్లి మీదుగా పీడబ్ల్యూడీ రోడ్డు నుంచి జమ్మనాపూర్ వరకు 4.40 కిలోమీటర్ల రహదారి నిర్మాణానికి రూ.360.80 లక్షలు కేటాయించారు.

**కొర్లకుంట--తూముకుంట రహదారి...**

వీపనగండ్ల మండలంలో కొర్లకుంట ఎక్స్ రోడ్డు నుంచి తూముకుంట--బొల్లారం ఎక్స్ రోడ్డు వరకు 8 కిలోమీటర్ల మేర రహదారి నిర్మించనున్నారు. ఈ పనులకు రూ.656 లక్షలు అంచనా వ్యయంగా నిర్ణయించారు.

**గ్రామీణ ప్రాంతాలకు మెరుగైన రవాణా...**

కొత్త రహదారుల నిర్మాణంతో మారుమూల గ్రామాల ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడనుంది. రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్లకు తరలించేందుకు, విద్యార్థులు పాఠశాలలు, కళాశాలలకు వెళ్లేందుకు, అత్యవసర సమయాల్లో ఆసుపత్రులకు చేరేందుకు రహదారులు ఎంతో ఉపయోగపడనున్నాయి. ప్రస్తుతం కొన్ని ప్రాంతాల్లో ఉన్న రహదారి సమస్యలకు ఈ పనులు పరిష్కారం చూపుతాయని అధికారులు తెలిపారు. నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

**అభివృద్ధిలో రహదారులదే కీలక పాత్ర...**

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి రహదారులు ప్రధాన ఆధారమని ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. రహదారి సౌకర్యం మెరుగుపడితే గ్రామాల మధ్య అనుసంధానం పెరగడంతో పాటు వ్యవసాయం, విద్య, వైద్యం, వ్యాపార రంగాలకు కూడా ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు.

**అధికారులు, ప్రజాప్రతినిధుల హాజరు...**

ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, అదనపు కలెక్టర్ దేవసహాయం, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు...

# తెలంగాణ పర్యాటక అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

**మన మీ వార్త సెప్టెంబర్ 05 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.**

ప్రపంచ పర్యాటక దినోత్సవం సెప్టెంబర్ 27 సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పర్యాటక అవార్డులు--2026 కోసం పర్యాటక శాఖ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నది. రాష్ట్రంలో పర్యాటక రంగ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్న వ్యక్తులు, సంస్థలు, ట్రావెల్ ఏజెంట్లు, టూర్ ఆపరేటర్లు, హోటళ్లు, రెస్టారెంట్లు, రిసార్టులు, పర్యాటక సంస్థలు తదితరులకు వివిధ విభాగాల్లో అవార్డులు అందించనున్నారు.

రచన/ప్రచురణ, తెలంగాణ పర్యాటకంపై ఉత్తమ చిత్రం, ట్రావెల్ ఏజెంట్లు, టూర్ ఆపరేటర్లు, హోటళ్లు, రిసార్టులు, రెస్టారెంట్లు, పర్యాటక గైడ్, గ్రామీణ పర్యాటక ప్రాజెక్టు, పర్యాటక విద్యాసంస్థలు, వైద్య పర్యాటకం, వినోద పార్కులు, వినూత్న పర్యాటక ప్రాజెక్టులు, సామాజిక మాధ్యమాలు, యువ పర్యాటక క్లబ్ తదితర విభాగాల్లో అవార్డులు ప్రకటించనున్నారు. హోటళ్లు, రెస్టారెంట్లు, రిసార్టులు తదితర విభాగాల్లో పనితీరు, వాతావరణం, పరిశుభ్రత, సేవలు, సౌకర్యాలు, పర్యాటకుల సంఖ్య, టర్నోవర్, విదేశీ మారకద్రవ్య



ఆదాయం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకోనున్నారు. పర్యావరణహిత విధానాలు, దివ్యాంగులకు కల్పిస్తున్న సౌకర్యాలు, పునరుత్పాదక ఇంధన వినియోగం, వ్యర్థాల నిర్వహణ, భద్రతా ప్రమాణాలు, కొత్త పద్ధతులు, ప్రత్యేక కార్యక్రమాల నిర్వహణకు కూడా ప్రాధాన్యం ఇవ్వనున్నారు. పర్యాటక రచనల విభాగంలో తెలుగు, ఆంగ్ల భాషల్లో ప్రచురితమైన వ్యాసాలు అర్హత పొందుతాయి. ట్రావెల్ ఏజెంట్లు, టూర్ ఆపరేటర్లు, హోటళ్లు, వైద్య పర్యాటక సంస్థలు తదితరులు అవసరమైన చోట చార్టర్డ్ అకౌంటెంట్ లేదా చట్టబద్ధ ఆడిటర్ ధ్రువపత్రాలను సమర్పించాల్సి ఉంటుంది.

అవార్డుల ఎంపిక కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కమిటీలు దరఖాస్తులను పరిశీలిస్తాయి. అవసరమైన సందర్భాల్లో సంబంధిత పర్యాటక ప్రాంతాలు, సంస్థలు, హోటళ్లు, రిసార్టులు తదితరాలను కమిటీ సభ్యులు స్వయంగా సందర్శించి పరిశీలిస్తారు. ఎంపికలో మార్గదర్శకాల్లో పేర్కొన్న అర్హతలు, పనితీరు, నాణ్యత, పర్యాటక రంగానికి అందించిన సేవలు తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుంటారు. ఎంపిక ప్రక్రియలో పర్యాటక శాఖ డైరెక్టర్ నిర్ణయం తుది నిర్ణయంగా ఉంటుంది. అర్హత కలిగిన వారు పూర్తి చేసిన దరఖాస్తుతో పాటు మార్గదర్శకాల ప్రకారం అవసరమైన ప్రతిపాదనలు, ధ్రువపత్రాలు, ఫొటోగ్రాఫ్‌లు, ఇతర ఆధారాలను జతచేసి సెప్టెంబర్ 7, 2026లోగా సమర్పించాలి. దరఖాస్తులను డైరెక్టర్, పర్యాటక శాఖ, తెలంగాణ ప్రభుత్వం, కళా భవన్, రవీంద్ర భారతి, సైఫాబాద్, హైదరాబాద్--500004 చిరునామాకు పంపాలి. వివరాల కోసం 9440816065, 9440816068 నంబర్లలో సంప్రదించవచ్చని పర్యాటక శాఖ తెలిపింది.

## జీవితంపై విరక్తితో యువకుడు ఆత్మహత్య:

**చిట్యాల:సెప్టెంబర్ 05 మీవార్త**



చిట్యాల మండల పరిధిలోని పాసింగడ్డ తండాకు చెందిన భూక్య తిరుపతి అలియాస్ సురేష్ (22) అనే యువకుడు ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చిట్యాల ఎస్ఐ పోచంపల్లి సతీష్ తెలిపారు. ?పోలీసులు మరియు మృతుని కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... పాసింగడ్డ తండాకు చెందిన భూక్య తిరుపతి తల్లిదండ్రులు సుమారు ఎనిమిది సంవత్సరాల క్రితమే మృతి చెందారు. దీంతో తిరుపతి తన చదువును ఆపేసి, కూలీ పనులు చేసుకుంటూ తన ఇద్దరు తమ్ముళ్లు, ఒక చెల్లెలి బాగోగులు చూసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. తల్లిదండ్రులు లేకపోవడం, తోబుట్టువుల పోషణ భారం కావడంతో తీవ్ర మనస్తాపానికి గురైన తిరుపతి జీవితంపై విరక్తి చెందాడు. ?ఈ క్రమంలో ఈ నెల 04వ తేదీ సాయంత్రం సుమారు 7:00 గంటల సమయంలో తన ఇంట్లోని ఐరన్ పైపుకు నైలాన్ తాడుతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికులు గమనించి కిందికి దించేలోపే అతను మృతి చెందాడు. ?ఈ ఘటనపై మృతుని కుటుంబసభ్యుడు భూక్య రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించినట్లు, మృతదేహాన్ని పంచనామా నిమిత్తం తరలించినట్లు ఎస్ఐ పోచంపల్లి సతీష్ పేర్కొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**కాసిపేట, సెప్టెంబరు 5 : (మన ఊరి వార్త మండల ప్రతినిధి)**



ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని కాసిపేట మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో సామాజిక చైతన్య వేదిక ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రశంస పత్రాలు అందుకున్న ఉత్తమ ఉపాధ్యాయులను శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ మాజీ రాష్ట్రపతి, సామాజిక తత్వవేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆశయాలు, ఆలోచనా విధానాలను ఆదర్శంగా తీసుకుని ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధన అందించాలన్నారు. పిల్లలను కన్నబిడ్డల మాదిరిగా ప్రేమిస్తూ, రాజు--పేద అనే తేడా లేకుండా విద్యను అందించే ఉపాధ్యాయులే నిజమైన గురువులని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని విద్యాబోధన సాగించాలని సూచించారు. విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో సామాజిక చైతన్య వేదిక ప్రధాన కార్యదర్శి కొమ్ముల బాపు, ముఖ్య సలహాదారు మద్ది వేణి చిన్న భీమయ్య, ప్రిన్సిపల్ అబ్దుల్ ఖలీల్, పాఠశాల ఉపాధ్యాయులు నాగమల్లయ్య, ఎం. రాకేష్‌కుమార్, శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

# కొల్లాపూర్‌లో కాంగ్రెస్ విజయోత్సవాల సందడి







- 1000 రోజుల ప్రజా పాలన విజయోత్సవాలకు భారీ ఏర్పాట్లు
- కొల్లాపూర్‌లో ఘనంగా బైక్ ర్యాలీలు
- ర్యాలీల్లో పాల్గొన్న మంత్రులు జూపల్లి కృష్ణారావు, సీతక్క
- సింగోటం, వెంకిరావుపల్లి నుంచి వేర్వేరుగా భారీ బైక్ ర్యాలీలు
- రాజావారి బంగ్లా వరకు కొనసాగిన ర్యాలీలు
- కాంగ్రెస్ శ్రేణుల భారీ తరలింపు.. కార్యకర్తల్లో ఉత్సాహం
- మంత్రులకు ఘన స్వాగతం పలికిన కలెక్టర్, ఎస్పీ

**ఉమ్మడి మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 05 మీ వార్త**

నాగర్ కర్నూలు జిల్లా కొల్లాపూర్ : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన 1000 రోజుల ప్రజా పాలన విజయోత్సవాలు నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. విజయోత్సవాల్లో భాగంగా కాంగ్రెస్ శ్రేణులు భారీ కార్యక్రమాలు చేపట్టడంతో కొల్లాపూర్‌లో సందడి నెలకొంది. పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి సీతక్క, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

**అభివృద్ధి పనులకు శంకుస్థాపన...**

మంత్రులు జూపల్లి కృష్ణారావు, డాక్టర్ దనసరి సీతక్క శనివారం నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గంలో పర్యటించారు. పెద్దకొత్తపల్లి మండలంలోని పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసేందుకు నక్కలపల్లి గేటు వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా రోడ్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు.

**మంత్రులకు ఘన స్వాగతం...**

మంత్రులు కొల్లాపూర్ నియోజకవర్గానికి చేరుకున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. జిల్లా ఉన్నతాధికారులు మంత్రులకు స్వాగతం పలకడంతో కార్యక్రమ ప్రాంగణంలో సందడి నెలకొంది.

**సింగోటం నుంచి భారీ బైక్ ర్యాలీ...**

1000 రోజుల ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా సింగోటం నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. పెద్ద సంఖ్యలో ద్విచక్ర వాహనాలతో ప్రారంభమైన ర్యాలీ కొల్లాపూర్ వైపు సాగింది. పార్టీ జెండాలు చేతబూనిన కార్యకర్తలు నినాదాలు చేస్తూ ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్నారు.

**వెంకిరావుపల్లి నుంచి మరో భారీ ర్యాలీ...**

వెంకిరావుపల్లి నుంచి కూడా కాంగ్రెస్ శ్రేణులు మరో భారీ బైక్ ర్యాలీ చేపట్టాయి. రెండు ప్రాంతాల నుంచి బయలుదేరిన ర్యాలీలు కొల్లాపూర్ పట్టణానికి చేరుకోవడంతో పట్టణంలో విజయోత్సవ వాతావరణం నెలకొంది. నాయకులు, కార్యకర్తల నినాదాలతో ప్రధాన రహదారులు సందడిగా మారాయి.

**రాజావారి బంగ్లా వరకు ర్యాలీ...**

సింగోటం, వెంకిరావుపల్లి నుంచి వచ్చిన బైక్ ర్యాలీలు కొల్లాపూర్‌లోని రాజావారి బంగ్లా వరకు కొనసాగాయి. భారీ సంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులు తరలిరావడంతో ర్యాలీ మార్గం జనసందోహంగా మారింది. పార్టీ జెండాలు, నినాదాలతో కాంగ్రెస్ కార్యకర్తలు తమ ఉత్సాహాన్ని ప్రదర్శించారు.

**భారీ బహిరంగ సభకు ఏర్పాట్లు...**

విజయోత్సవాల్లో భాగంగా కొల్లాపూర్‌లో భారీ బహిరంగ సభ నిర్వహించేందుకు కాంగ్రెస్ నాయకులు ఏర్పాట్లు చేశారు. నియోజకవర్గంలోని వివిధ మండలాలు, గ్రామాల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో సభకు తరలివచ్చారు. సభలో మంత్రులు ప్రభుత్వ 1000 రోజుల పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించనున్నారు.

**అభివృద్ధి, సంక్షేమమే ప్రధాన ఎజెండా...**

కొల్లాపూర్ నియోజకవర్గంలో చేపట్టిన రోడ్ల అభివృద్ధి, గ్రామీణ మౌలిక వసతుల పనులతో పాటు ప్రజలకు అందుతున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే లక్ష్యంతో విజయోత్సవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. భవిష్యత్‌లో నియోజకవర్గంలో చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాలపై కూడా మంత్రులు దిశానిర్దేశం చేయనున్నట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి.మొత్తంగా 1000 రోజుల ప్రజా పాలన విజయోత్సవాలు, భారీ బైక్ ర్యాలీలు, అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, మంత్రుల పర్యటనతో కొల్లాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ శ్రేణుల్లో జోష్ నెలకొంది...

## సీఆర్పీఎఫ్ క్యాంపస్లో దూరవిద్యా కేంద్రం ఏర్పాటు

**జవహర్ నగర్, సెప్టెంబర్ 5:(వార్త ప్రతినిధి)**



ఉన్నత చదువుల అభ్యాసనకు దూరవిద్యాకేంద్రం(బీఆర్ఎఓయూ) ద్వారా సీపీఆర్పీఎఫ్ క్యాంపస్లో చక్కని సువర్ణవకాశం కల్పిస్తుందని, అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవాలని సీఆర్పీఎఫ్ డీఐజీపీ డాక్టర్ వీర్రాజు అన్నారు. చంద్రపురికాలనీ డివిజన్ పరిధిలోని అరుంధతినగర్ సీఆర్పీఎఫ్ క్యాంపస్లో శనివారం సీఆర్పీఎఫ్ డీఐజీపీ డాక్టర్ వీర్రాజు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వీర్రాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి విద్యను అందించాలనే ఉద్దేశ్యంతో సీఆర్పీఎఫ్ క్యాంపస్లో దూరవిద్యా కేంద్రం ఏర్పాటు చేశామని, చదువును మధ్యలో ఆపేసిన వారు ఎలాంటి ఇబ్బందులు పడకుండా దూరవిద్యాతో బంగారు భవిష్యత్తును సొంతం చేసుకోవచ్చని అన్నారు. బీఏ, బి.కామ్, బీఎస్సీ కోర్సులు ప్రవేశపెట్టామని, ఆన్లైన్ ద్వారా కూడా తరగతులు వినవచ్చని పేర్కొన్నారు. దివ్యాంగులకు ప్రత్యేక రాయితీ కల్పించామని, తక్కువ ఫీజులోనే డిగ్రీ అర్హతలు పొందవచ్చని తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు ఈ నెల 9వ వరకు దరఖాస్తులు చేసుకోవాలని, లేకుంటే అపరాధ రుసుముతో చెల్లించాల్సి వస్తోందని పేర్కొన్నారు. పరిసర ప్రాంతాల ప్రజలు చదువుకోవచ్చని, విద్యతో మీ వృత్తిని మరింత ఉన్నతంగా తీర్చిదిద్దుకోవచ్చన్నారు. మరింత సమాచారం కోసం సీఆర్పీఎఫ్ వైస్ ప్రిన్సిపల్ హరిశంకర్ 9559034477ను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ పర్యాటక అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

**మన మీ వార్త సెప్టెంబర్ 05 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.**

హనుమకొండ , సెప్టెంబర్ 5: ప్రపంచ పర్యాటక దినోత్సవం సెప్టెంబర్ 27 సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పర్యాటక అవార్డులు--2026 కోసం పర్యాటక శాఖ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నది. రాష్ట్రంలో పర్యాటక రంగ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్న వ్యక్తులు, సంస్థలు, ట్రావెల్ ఏజెంట్లు, టూర్ ఆపరేటర్లు, హోటళ్లు, రెస్టారెంట్లు, రిసార్టులు, పర్యాటక సంస్థలు తదితరులకు వివిధ విభాగాల్లో అవార్డులు అందించనున్నారు. రచన/ప్రచురణ, తెలంగాణ పర్యాటకంపై ఉత్తమ చిత్రం, ట్రావెల్ ఏజెంట్లు, టూర్ ఆపరేటర్లు, హోటళ్లు, రిసార్టులు, రెస్టారెంట్లు, పర్యాటక గైడ్, గ్రామీణ పర్యాటక ప్రాజెక్టు, పర్యాటక విద్యాసంస్థలు, వైద్య పర్యాటకం, వినోద పార్కులు, వినూత్న పర్యాటక ప్రాజెక్టులు, సామాజిక మాధ్యమాలు, యువ పర్యాటక క్లబ్ తదితర విభాగాల్లో అవార్డులు ప్రకటించనున్నారు. హోటళ్లు, రెస్టారెంట్లు, రిసార్టులు తదితర విభాగాల్లో పనితీరు, వాతావరణం, పరిశుభ్రత, సేవలు, సౌకర్యాలు, పర్యాటకుల సంఖ్య, టర్నోవర్, విదేశీ మారకద్రవ్య ఆదాయం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకోనున్నారు. పర్యావరణహిత విధానాలు, దివ్యాంగులకు కల్పిస్తున్న సౌకర్యాలు, పునరుత్పాదక ఇంధన వినియోగం, వ్యర్థాల నిర్వహణ, భద్రతా ప్రమాణాలు, కొత్త పద్ధతులు, ప్రత్యేక కార్యక్రమాల నిర్వహణకు కూడా ప్రాధాన్యం ఇవ్వనున్నారు. పర్యాటక రచనల విభాగంలో తెలుగు, ఆంగ్ల భాషల్లో ప్రచురితమైన వ్యాసాలు అర్హత పొందుతాయి. ట్రావెల్ ఏజెంట్లు, టూర్ ఆపరేటర్లు, హోటళ్లు, వైద్య పర్యాటక సంస్థలు తదితరులు అవసరమైన చోట చార్టర్డ్ అకౌంటెంట్ లేదా చట్టబద్ధ ఆడిటర్ ధ్రువపత్రాలను సమర్పించాల్సి ఉంటుంది. అవార్డుల ఎంపిక కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కమిటీలు దరఖాస్తులను పరిశీలిస్తాయి. అవసరమైన సందర్భాల్లో సంబంధిత పర్యాటక ప్రాంతాలు, సంస్థలు, హోటళ్లు, రిసార్టులు తదితరాలను కమిటీ సభ్యులు స్వయంగా సందర్శించి పరిశీలిస్తారు. ఎంపికలో మార్గదర్శకాల్లో పేర్కొన్న అర్హతలు, పనితీరు, నాణ్యత, పర్యాటక రంగానికి అందించిన సేవలు తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుంటారు. ఎంపిక ప్రక్రియలో పర్యాటక శాఖ డైరెక్టర్ నిర్ణయం తుది నిర్ణయంగా ఉంటుంది. అర్హత కలిగిన వారు పూర్తి చేసిన దరఖాస్తుతో పాటు మార్గదర్శకాల ప్రకారం అవసరమైన ప్రతిపాదనలు, ధ్రువపత్రాలు, ఫొటోగ్రాఫ్‌లు, ఇతర ఆధారాలను జతచేసి సెప్టెంబర్ 7, 2026లోగా సమర్పించాలి. దరఖాస్తులను డైరెక్టర్, పర్యాటక శాఖ, తెలంగాణ ప్రభుత్వం, కళా భవన్, రవీంద్ర భారతి, సైఫాబాద్, హైదరాబాద్--500004 చిరునామాకు పంపాలి. వివరాల కోసం 9440816065, 9440816068 నంబర్లలో సంప్రదించవచ్చని పర్యాటక శాఖ తెలిపింది.

## ఈ నెల 7 న ఎమ్మార్పీఎస్ మహిళా విభాగం రాష్ట్ర స్థాయి సమావేశం.

- మెదక్ జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవన్ లో సమావేశం ఏర్పాటు
- ముఖ్య అతిథిగా హాజరవుతున్న పద్మశ్రీ అవార్డు గ్రహీత ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ

**మెదక్ సెప్టెంబర్ 5 మన మీ వార్త ప్రతినిధి**






తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల మహిళా విభాగం జాతీయ స్థాయి సమావేశం ఈ నెల 7 న మెదక్ జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవనంలో జరుగుతుందని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పద్మశ్రీ అవార్డు గ్రహీత ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ, హాజరవనున్నట్లు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పిఎస్ అనుబంధ సంఘాల మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు పల్లెపాటి మాదవి మాదిగ,జిల్లా ప్రధాన కార్యదర్శి తప్పెట పుష్ప మాదిగ, వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షురాలు స్వరూప ముదిరాజ్,లు జాతీయ స్థాయి సమావేశ కార్యక్రమానికి ఉమ్మడి సంగారెడ్డి మెదక్ జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామ మండల జిల్లా స్థాయి మహిళా విభాగం కమిటీ సభ్యులు అలాగే మహిళా విభాగం కార్యవర్గ సభ్యులు హాజరై విజయవంతం చేయవలసిందిగా ఈ సందర్భంగా తెలిపారు.

## కేఎల్ లేకపోయినా దులీప్ ట్రోఫీ ఫైనల్‌కు మేం సిద్ధం



ంటర్నెట్ డెస్క్: దులీప్ ట్రోఫీ ఫైనల్‌కు సర్వం సిద్ధమైంది. ఆదివారం నుంచే ఈస్ట్ జోన్, సౌత్ జోన్ జట్ల మధ్య తుది పోరు జరగనుంది. తిలక్ వర్మ నాయకత్వంలోని సౌత్ జోన్ జట్టులో సిరాజ్, దేవదత్ పడిక్కల్ ఆడటం ఖాయమే. అయితే, కేఎల్ రాహుల్ రాకపై సందిగ్ధత ఉంది. రాహుల్ ఈ మ్యాచ్‌లో ఆడటం లేదని తిలక్ వెల్లడించాడు. ఫైనల్ నేపథ్యంలో ఇరు జట్ల కెప్టెన్లు తిలక్, ఇషాన్ కిషన్ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. “సీనియర్ పేసర్ షమీని అడ్డుకొనేందుకు సిద్ధంగానే ఉన్నాం. ఈ మ్యాచ్ రసవత్తరంగానే ఉండబోతోంది. గత మ్యాచ్‌లో షమీ ఎలా బౌలింగ్ చేశాడో మేం గమనించాం. బ్యాటర్లను ఇబ్బంది పెడుతూ లైన్ అండ్ లెంగ్త్‌తో కట్టడి చేసేందుకు ప్రయత్నిస్తాడు. అతడి బౌలింగ్‌ను ఎదుర్కొని సత్తా చాటుతాం” అని తిలక్ వర్మ తెలిపాడు. “మహ్మద్ షమీ అత్యుత్తమ ప్లేయర్. బెంగాల్ తరఫున ఆడేటప్పటి నుంచి అద్భుతమైన ప్రదర్శన చేస్తున్నాడు. వికెట్లు తీయడంతోపాటు మైదానంలో తన శక్తినంతా వినియోగిస్తాడు. భారత క్రికెట్‌కూ ఎన్నో సేవలు అందించాడు. ఇప్పుడందరూ వయసు గురించి మాట్లాడుతున్నారు. కానీ, అది కేవలం ఒక నంబర్ మాత్రమే. అతడి కష్టం గురించి ఎవరూ అనడం లేదు. ఇప్పటికీ షమీ భాయ్‌లో వికెట్ల దాహం తీరలేదు” అని ఇషాన్ తెలిపాడు. షమీతోపాటు యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ ఎలా ఆడతాడనేది ఆసక్తికరంగా మారింది.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు





**నర్సాపూర్ మీ వార్త ప్రతినిధి సెప్టెంబర్ (5):**
నర్సాపూర్ లోని విజేత హై స్కూల్ పాఠశాలలో టీచర్స్ డే పురస్కరించుకొని విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారారు. సెప్టెంబర్ 5 టీచర్స్ డే సందర్భంగా శనివారం పాఠశాలలో ఘనంగా టీచర్స్ డే వేడుకలను, గురుపూజోత్సవాన్ని నిర్వహించారు. ఉపాధ్యాయులుగా మారిన విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయ అనుభవాలను తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో గురుపూజోత్సవాన్ని నిర్వహించి తమకు విద్యాబుద్ధులు నేర్పుతున్న ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా విజేత హై స్కూల్ ప్రిన్సిపల్ దీపక్ దాస్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే రూపుదిద్దుకుంటుందని ప్రతి ఉపాధ్యాయుడు నిత్య విద్యార్థిగా మారి విద్యార్థులకు విద్యాబోధన చేయాలన్నారు. ఉపాధ్యాయులను ప్రతి ఒక్కరూ గౌరవించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ షైన్ బేగం, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## మానేపల్లి లో విద్యుత్ షాక్ తో యువ రైతు మృతి

**సెప్టెంబర్ 5 మన మీ వార్తా ప్రతినిధి వెల్దుర్తి**



విద్యుత్ షాక్ తగిలి ఓ యువ రైతు మృతి చెందిన సంఘటన మండలంలోని మానేపల్లి గ్రామంలో శనివారం జరిగింది.. గ్రామానికి చెందిన రిక్కం శ్రీకాంత్ (30) శనివారం 6 గంటలకు కుటుంబ సభ్యులతో కలిసి పొలం వద్దకు వెళ్ళాడు పొలానికి నీరు పెట్టేందుకు మోటారు ఆన్ చేస్తుండగా శ్రీకాంత్‌కు ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగలడంతో . అక్కడికక్కడే కుప్పకూలి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అందరితో ఆప్యాయంగా ఉండే శ్రీకాంత్ విద్యుత్ ప్రమాద రూపంలో మృతి చెందడంతో గ్రామంలో విషాదం నెలకొంది. కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. భార్య అనుష ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని శవాన్ని పోస్ట్మార్టం నిమిత్తం తూప్రాన్ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు వెల్దుర్తి ఎస్ఐ కరుణాకర్ రెడ్డి తెలిపారు.



## కాకతీయ హైస్కూల్లో టీచర్స్ డే వేడుకలు



**చిట్యాల, సెప్టెంబర్ 5 (మీ వార్త) :**
భారతదేశ మాజీ రాష్ట్రపతి స్వర్గీయ సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినాన్ని భారత ప్రభుత్వం ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5వ తేదీని అతని జన్మదినాన్ని గురుపూజోత్సవ కార్యక్రమంగా జరుపుకుంటారు. అందులో భాగంగా చిట్యాల మండల కేంద్రంలోని కాకతీయహై స్కూల్లో గురుపూజోత్సవ కార్యక్రమంలో భాగంగా పాఠశాలలోని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు పాఠశాల కరస్పాండెంట్ షీల్డ్ లు బహుకరించి శాలువాలతో ఘనంగా సన్మానించారు.
ఈ సందర్భంగా కరెస్పాండెంట్ మహమ్మద్ రాజ్ మహమ్మద్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు రాధాకృష్ణన్ ను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులకు పాఠాలు బోధించాలని విద్యార్థులను సమాజంలో ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దాలని తెలియజేశారు. ఈ సమావేశంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక చింతల తో పాటు పర్యావరణ పరిరక్షణ ఎంతో అవసరం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్, సెప్టెంబర్ 5 ( మన మీ వార్త):**





బీరప్పగడ్డ డివిజన్ పరిధిలోని సీతారామ కాలనీలో ఉన్న శ్రీ సీతారాముల ఆలయాన్ని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శనివారం దర్శించుకున్నారు. స్థానిక నాయకుడు పల్లె రాజ్‌కుమార్ ప్రత్యేక ఆహ్వానం మేరకు ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు కాలనీవాసులు, స్థానిక నాయకులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయంలో శ్రీ సీతారామచంద్రస్వామికి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో పర్యావరణ పరిరక్షణకు సంకేతంగా మొక్కలు నాటారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతో పాటు పర్యావరణ పరిరక్షణను ప్రతి ఒక్కరూ బాధ్యతగా స్వీకరించాలని పిలుపునిచ్చారు. కాలనీల్లో పచ్చదనాన్ని పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల ముందు, ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులతో పాటు కాలనీ ముఖ్య నాయకులు, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, ఆలయ నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

# యువతను నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్

- కాంగ్రెస్ 1000 రోజుల దగా పాలనపై బీఆర్ఎస్ పోరుబాట..
- పరకాలలో అంబేద్కర్ సెంటర్ నుంచి బస్టాండ్ వరకు భారీ ర్యాలీ..
- అంబేద్కర్ సెంటర్లో ధర్నా..పోలీసుల అత్యుత్సాహంతో తోపులాట..
- విద్యార్థులను అడ్డుకున్న పోలీసుల తీరుపై
- చల్లా ధర్మారెడ్డి ఆగ్రహం..

**పరకాల ప్రతినిధి మన మీ వార్త**



పరకాల: ఎన్నికల ముందు యువతకు అరచేతిలో వైకుంఠం చూపించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను గాలికొదిలేసిందని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మండిపడ్డారు. విద్యార్థులు, నిరుద్యోగుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్న రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి యువత తగిన గుణపాఠం చెబుతుందని హెచ్చరించారు.
కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల విఫల పాలనకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ చేపట్టిన నిరసన కార్యక్రమాల్లో భాగంగా నాలుగో రోజు పరకాల పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ సెంటర్ నుంచి ప్రారంభమైన ర్యాలీ బస్టాండ్ కూడలి వరకు సాగి తిరిగి అంబేద్కర్ సెంటర్‌కు చేరుకుంది. వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు స్వచ్ఛందంగా ర్యాలీలో పాల్గొని తమ మద్దతు తెలిపారు. అయితే ర్యాలీలో పాల్గొనేందుకు వస్తున్న పాలిటెక్నిక్ విద్యార్థులను పోలీసులు అడ్డుకోవడంపై చల్లా ధర్మారెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "విద్యార్థులను చూస్తే రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి ఎందుకంత భయం? ప్రశ్నించే గొంతులను అడ్డుకోవడం చేతగాని పాలనకు నిదర్శనం" అని విమర్శించారు.

**హామీలు ఎక్కడ రేవంత్‌రెడ్డి?**
కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా యువతను మోసం చేస్తోందని చల్లా ధర్మారెడ్డి ఆరోపించారు.
నిరుద్యోగులకు నెలకు రూ.4,000 భృతి ఏమైంది?
తొలి ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు ఏమయ్యాయి?
జాబ్ క్యాలెండర్ ఎక్కడ?
యూత్ కమిషన్ ఏర్పాటు ఏమైంది?
విద్యార్థులకు రూ.10 లక్షల వడ్డీలేని రుణాలు ఎక్కడ?
విద్యార్థినులకు ఎలక్ట్రిక్ స్కూటీలు ఏమయ్యాయి?
రూ.5 లక్షల విద్యా భరోసా కార్డు ఎక్కడ?
ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు ఎందుకు పెండింగ్‌లో ఉన్నాయి?
ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు విదేశీ విద్య కోసం రూ.25 లక్షల ఆర్థిక సహాయం ఎక్కడ?

**బీఆర్ఎస్ హయాంలో.. విద్యారంగానికి పెద్దపీట..**
బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో విద్యారంగాన్ని బలోపేతం చేసేందుకు అనేక కార్యక్రమాలు చేపట్టామని చల్లా ధర్మారెడ్డి తెలిపారు.
294 నుంచి 1,000కు పైగా గురుకులాలు, జూనియర్ కళాశాలలు, ప్రత్యేక మైనార్టీ గురుకులాలు ఏర్పాటు చేశామని చెప్పారు. 'మన ఊరు--మన బడి', 'మన బస్తీ--మన బడి' కింద రూ.7,900 కోట్లతో పాఠశాలల్లో మౌలిక వసతులు అభివృద్ధి చేశామని తెలిపారు.
ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లతో పాటు కొత్త మెడికల్ కాలేజీల ఏర్పాటు, యూనివర్సిటీల బలోపేతం చేపట్టామని పేర్కొన్నారు. మహాత్మా జ్యోతిబా పూలే, అంబేద్కర్ విదేశీ విద్యానిధి పథకాల ద్వారా విదేశీ విద్యకు ఒక్కో విద్యార్థికి రూ.20 లక్షల వరకు ఆర్థిక సహాయం అందించామని తెలిపారు.

**జీఓ 97ను వెంటనే రద్దు చేయాలి..**
పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని జీఓ 97ను వెంటనే రద్దు చేయాలని చల్లా ధర్మారెడ్డి డిమాండ్ చేశారు.
యువత భవిష్యత్తుతో ఆడుకుంటే బీఆర్ఎస్ చూస్తూ ఊరుకోదు. విద్యార్థులకు ఇచ్చిన ప్రతి హామీ అమలు చేసే వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తాం.. ప్రజాక్షేత్రంలో నిలదీస్తాం" అని చల్లా ధర్మారెడ్డి స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, యువజన నాయకులు, విద్యార్థులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పటిష్ట బందోబస్తు నడుమ ప్రశాంతంగా మంత్రి సీతక్క పర్యటన







- అప్రమత్తతతో విధులు,సమన్వయంతో బందోబస్తు
- భద్రతా ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించిన ఎస్పీ సునిత రెడ్డి
- మంత్రి సీతక్కకు పూల మొక్క అందజేసిన జిల్లా ఎస్పీ
- ట్రాఫిక్, పార్కింగ్‌పై ప్రత్యేక దృష్టి
- పోలీసు సిబ్బందికి ఎస్పీ కీలక సూచనలు
- ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పర్యటన పూర్తి

**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా సెప్టెంబర్ 05 మీ వార్త**

వనపర్తి టౌన్ : తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి డా. దనసరి అనసూయ (సీతక్క) శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలో నిర్వహించిన పలు అభివృద్ధి కార్యక్రమాల పర్యటన ప్రశాంతంగా ముగిసింది. మంత్రి పర్యటనను పురస్కరించుకుని వనపర్తి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు, కట్టుదిట్టమైన బందోబస్తు చేపట్టారు.

**ఎస్పీకి స్వయంగా పర్యవేక్షణ...**
జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్ మంత్రి పర్యటనకు సంబంధించిన భద్రతా ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు. కార్యక్రమాలు జరిగే ప్రదేశాలు, మంత్రి రాకపోకల మార్గాలు, ముఖ్యమైన కూడళ్లు, పార్కింగ్ ప్రాంతాలను పరిశీలించి పోలీసు అధికారులకు అవసరమైన సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.

**మంత్రికి పూల మొక్కతో స్వాగతం...**
ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ, వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమాలకు మంత్రి సీతక్క హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సునిత రెడ్డి మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసి సాదరంగా స్వాగతం పలికారు.



**బందోబస్తుపై అధికారులకు ఆదేశాలు...**
మంత్రి పర్యటనలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు. తమకు కేటాయించిన విధులను క్రమశిక్షణతో, సమన్వయంతో సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ నిర్వహణ, భద్రతా చర్యలను సమన్వయంతో చేపట్టాలని పోలీసు అధికారులకు సూచించారు.

**కీలక ప్రాంతాల్లో ప్రత్యేక భద్రత...**
మంత్రి రాకపోకల మార్గాలు, కార్యక్రమాల ప్రదేశాలు, ప్రధాన కూడళ్లు, పార్కింగ్ ప్రాంతాల్లో పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. భద్రతా ఏర్పాట్లను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ఎస్పీ సిబ్బందికి సూచనలు చేశారు.

**ప్రజాప్రతినిధుల హాజరు...**
మంత్రి సీతక్క పర్యటనలో రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి, వనపర్తి ఎమ్మెల్యే తదితర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అభివృద్ధి కార్యక్రమాలు ప్రశాంత వాతావరణంలో కొనసాగేందుకు పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది.

**పోలీసు సిబ్బందికి ఎస్పీ అభినందనలు...**
ముందస్తు భద్రతా చర్యలు, సమగ్ర బందోబస్తు ప్రణాళిక, సమర్థవంతమైన ట్రాఫిక్ నియంత్రణ, నిరంతర పర్యవేక్షణతో మంత్రి పర్యటన ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ప్రశాంతంగా ముగిసింది. ఈ సందర్భంగా మంత్రి పర్యటనలో అప్రమత్తత, క్రమశిక్షణ, సమన్వయంతో విధులు నిర్వర్తించిన పోలీసు అధికారులు, సిబ్బందిని ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్ అభినందించారు. మొత్తంగా పటిష్టమైన పోలీసు బందోబస్తు, సమన్వయంతో మంత్రి సీతక్క పర్యటన జిల్లా పోలీస్ శాఖ అధికారులు సజావుగా సాగించారు....

# భావితరాల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

- ఉపాధ్యాయుల సేవలకు పోలీసుల ఘన సన్మానం
- బీరంగూడ జడ్పీహెచ్ఎస్‌లో 33 మంది ఉపాధ్యాయులకు సత్కారం..
- 907 మంది విద్యార్థులకు భద్రతపై అవగాహన

**పటాన్ చేరు సెప్టెంబర్ 05 మీ వార్త ప్రతినిధి :**

ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు అమీన్పూర్ పోలీసుల ఆధ్వర్యంలో బీరంగూడ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో శుక్రవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. పాఠశాలలోని 907 మంది విద్యార్థుల సమక్షంలో 33 మంది ఉపాధ్యాయులను విద్యారంగానికి వారు అందిస్తున్న విశిష్ట సేవలను గుర్తిస్తూ ఘనంగా సన్మానించారు. అమీన్పూర్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్ఓ ఎం. ప్రవీణ్‌రెడ్డి(సీఐ) ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యాయుల అంకితభావాన్ని కొనియాడారు. భావితరాల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని, సమాజ నిర్మాణంలో వారి సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మాదకద్రవ్యాల దుర్వినియోగ నివారణ, రహదారి భద్రత, ట్రాఫిక్ నిబంధనలు, సైబర్ నేరాలు, ఆన్‌లైన్ భద్రత, మహిళల భద్రత, బాలల రక్షణ తదితర అంశాలపై పోలీసులు అవగాహన కల్పించారు. సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగించాలని, దాని దుష్ప్రభావాలకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటిస్తూ, మాదకద్రవ్యాలకు పూర్తిగా దూరంగా ఉండాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను గౌరవిస్తూ వారి మార్గదర్శకాలను పాటించాలని తెలిపారు. విద్యపై పూర్తి దృష్టి సారించి మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు.




ఎటువంటి బెదిరింపులు, వేధింపులు లేదా అనుమానాస్పద కార్యకలాపాలు ఎదురైనా వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులను సంప్రదించాలని పేర్కొన్నారు. సోషల్ మీడియా దుర్వినియోగం లేదా మాదకద్రవ్యాల వ్యసనానికి గురైన వారిని సమాజం చిన్నచూపు చూడకుండా, సానుభూతితో ఆదరించి సరైన మార్గంలో నడిపించాలని పోలీస్ అధికారులు సూచించారు. కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు, పోలీసులు, సమాజం సమిష్టిగా వారికి అవసరమైన అవగాహన, మార్గదర్శకత్వం అందించాలని తెలిపారు. ఈ సందర్భంగా అమీన్పూర్ పోలీసులు ఉపాధ్యాయులందరికీ హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

# అసెంబ్లీకి రాని కేసీఆర్ రాజీనామా చేయాలి: ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్)

**ఉప్పల్, సెప్టెంబర్ 5 (మన మీ వార్త ):**




అసెంబ్లీకి హాజరుకాకుండా ప్రజా సమస్యలను పట్టించుకోకుండా వ్యవహరిస్తున్న బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం ఈసీఐఎల్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన ధర్నా నిర్వహించారు.
సీఎం రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ మందుముల పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా బీరప్పగడ్డ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్) కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి నిరసనలో పాల్గొన్నారు. కేసీఆర్ ప్రజా సమస్యలపై స్పందించాల్సిన బాధ్యత కలిగిన ప్రధాన ప్రతిపక్ష నేతగా అసెంబ్లీకి హాజరై తన బాధ్యతలను నిర్వర్తించాలని ఆయన డిమాండ్ చేశారు. అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాని కేసీఆర్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు.

అలాగే సెప్టెంబర్ 6న హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద నిర్వహించనున్న నిరసన సభకు ఉప్పల్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, వివిధ డివిజన్ల అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు, వివిధ సెల్‌ల నాయకులు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థులు, యువత సమస్యల పరిష్కారం పై భారీ ర్యాలీ








**కాప్రా, ఈ.సి.ఐ.ఎల్ సెప్టెంబర్ 5: (వార్త ప్రతినిధి)**

ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి , సోమశేఖర్ రెడ్డి తో కలిసి మల్కాజ్గిరి పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మా రెడ్డి పాల్గొన్నారు.. ఢవిద్యార్థులు, యువత ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు విద్యార్థులు, నిరుద్యోగ యువత ఆధ్వర్యంలో శుక్రవారం భారీ ర్యాలీ నిర్వహించారు. రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే చెల్లించాలి, జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలి, యూత్ డిక్లరేషన్‌ను అమలు చేయాలి అనే ప్రధాన డిమాండ్లతో ఈ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు, నిరుద్యోగ యువత భవిష్యత్తుతో ముడిపడి ఉన్న సమస్యలను ప్రభుత్వం సీరియస్‌గా పరిగణించి వెంటనే పరిష్కరించాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న రీయింబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించడంతో పాటు, నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను అమలు చేసి ఉద్యోగ అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.
యువతకు భవిష్యత్తుపై భరోసా కల్పించేందుకు జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేసి, యూత్ డిక్లరేషన్‌ను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యార్థుల విద్యాభ్యాసానికి ఆర్థిక ఇబ్బందులు అడ్డంకిగా మారకుండా రీయింబర్స్‌మెంట్ బకాయిలను త్వరితగతిన విడుదల చేయాలని అన్నారు. విద్యార్థుల హక్కుల కోసం -- యువత భవిష్యత్తు కోసం -- హామీల అమలు కోసం ఐక్యంగా పోరాడుదాం అంటూ నినాదాలతో ర్యాలీ ఉత్సాహంగా సాగింది.

ఈ కార్యక్రమంలో కాపుర డివిజన్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బైరి నవీన్ గౌడ్, ఎం.కే బద్రుద్దీన్, వడ్లకొండ కృష్ణ గారు, కొప్పుల కుమార్, ఎన్ మహేష్, గోవికర్ నవీన్, ఎం.డి గౌస్, మచ్చ కొండలు గౌడ్ మహిళా నాయకురాలు లతా, సరిత నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎల్లన్న ప్రథమ వర్ధంతి

**పటాన్ చేరు సెప్టెంబర్ 05 మీ వార్త ప్రతినిధి :**

- అజాత శత్రువు ఎల్లన్న..
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి





తన చివరి శ్వాస వరకు కార్మికుల సంక్షేమం, హక్కులతో పాటు ప్రత్యేక తెలంగాణ సాధన కోసం అంకితం చేసిన మహోన్నత నాయకుడు.. అజాత శత్రువు ఎల్లన్న అని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శనివారం తెల్లాపూర్ పరిధిలోని జి ఎల్లయ్య ఎంక్లేవ్ లో కార్మిక నాయకుడు దివంగత ఎల్లయ్య ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరై, ఎల్లన్న విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ గారు మాట్లాడుతూ. నిరంతరం కార్మికుల హక్కుల, సంక్షేమం కోసం పోరాటం చేస్తూనే మలిదశ తెలంగాణ ఉద్యమంలో ఎల్లన్న కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. పార్టీలకు అతీతంగా అందరి మన్ననలు పొంది అజాతశత్రువుగా చరిత్రలో నిలిచిపోయారని కొనియాడారు. ఆయన జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ కార్పొరేటర్ శంకర్ యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దేవేందర్ యాదవ్,మల్లారెడ్డి, ఎల్లన్న కుటుంబ సభ్యులు, కార్మిక సంఘాల ప్రతినిధులు, కార్మికులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ లో చేరిన కోర్కల్ గ్రామ సర్పంచ్,వార్డు సభ్యులు..

- కడుపు నింపిన కాంగ్రెస్ పార్టీకే మా మద్దతు..
- భారీఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరిక,ఆహ్వానించిన హుజురాబాద్ ఇంచార్జి వొడితల ప్రణవ్.
- 1000 రోజుల ప్రజాపాలనకు ఇదే నిదర్శనం..


**మన మీ వార్త హుజూరాబాద్ ప్రతినిధి సెప్టెంబర్ 05**





వీణవంక మండలంలో కాంగ్రెస్ పార్టీ దూకుడు కొనసాగుతుంది. శనివారం రోజున వీణవంక మండలం కోర్కల్ గ్రామ సర్పంచ్ రమ్యకృష్ణ-అనిల్,వార్డు సభ్యులు,కుల సంఘాల అధ్యక్షులు,వివిధ పార్టీలకు చెందిన 150 మంది నాయకులు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ప్రణవ్. అనంతరం వారు మాట్లాడుతూ ఇసుక మీద ఆధారపడి జీవనం సాగిస్తున్న మాకు సాండ్ టాక్స్ కల్పించి జీవనోపాధి కల్పించారని,కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు చేరి వారు సంతోషంగా ఉన్నారని,ఆ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. గ్రామంలోని కొన్ని సమస్యలు ప్రణవ్ దృష్టికి తీసుకురాగా వాటిని పరిష్కరిస్తానని తెలిపారు.

**అర్హులైన అందరికీ సంక్షేమ పథకాలు అందిస్తా...ప్రణవ్..**



నియోజకవర్గ వ్యాప్తంగా అర్హులైన ప్రతి లబ్ధిదారునికి కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేస్తామని వొడితల ప్రణవ్ అన్నారు. సంక్షేమం,అభివృద్ధి రెండు ప్రధానంగా ముందుకు వెళు_న్నామని,అధికారంలోకి వచ్చి 1000 రోజులు అయిన సందర్భంగా పార్టీలో చేరడం శుభపరిణామమని అన్నారు. కోర్కల్ గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని నిధులు,కేటాయించి అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వీణవంక మండల ప్రజాప్రతినిధులు,మండల అధ్యక్షుడు,మండల నాయకులు,మైనారిటీ నాయకులు,వివిధ గ్రామాల సర్పంచులు,ఉప సర్పంచులు,వార్డు సభ్యులు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 9వ వార్డులో సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం అందజేసిన కౌన్సిలర్ పూర్ణ చారి

**పరకాల ప్రతినిధి మన మీ వార్త**



హనంకొండ జిల్లా పరకాల లో జరిగిన సాధారణ సర్వసభ్య సమావేశంలో. పరకాల మున్సిపాలిటీలోని తొమ్మిదవ వార్డులో దామెర చెరువు మత్తడి కాలువ నిర్మాణం మరియు బస్టాండ్ నుండి డిపో వరకు సైడ్ డ్రైనేజీ నిర్మాణం కొరకు, మరియు తొమ్మిదవ వార్డులో గల వివిధ సిసి రోడ్లు మరియు డ్రైనేజీలు కొత్తగా నిర్మించాల్సిందిగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి వినతి పత్రం ఇచ్చి వార్డ్ సమస్యలను తీర్చాలని కోరిన స్థానిక తొమ్మిదవ వార్డ్ కౌన్సిలర్ బెజ్జెంకి పూర్ణాచారిలి,,

## పరకాలలో ఉద్రిక్తత..

- పరకాల అంబేద్కర్ సెంటర్‌లో మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి
- ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా ఉద్రిక్తతకు దారితీసింది.

**పరకాల ప్రతినిధి మన మీ వార్త**



హనంకొండ జిల్లా పరకాల లో ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ బీఆర్ఎస్వీ నాయకులు చేపట్టిన ఆందోళనకు పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆందోళనకారులు పెద్దఎత్తున నినాదాలు చేస్తూ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. ధర్నాను అదుపులోకి తీసుకునేందుకు పోలీసులు ప్రయత్నించడంతో నాయకులు, పోలీసుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుని తోపులాటకు దారితీసింది. దీంతో అంబేద్కర్ సెంటర్‌లో కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## నివాళులర్పించిన పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు సోదా రామకృష్ణ

**పరకాల ప్రతినిధి మన మీ వార్త**



పరకాల మున్సిపల్ పరిధిలోని 17 వార్డుకు చెందిన యాట పోశాలు ఇటీవల అనారోగ్యంతో మరణించగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు సోదా రామకృష్ణ , సమన్వయ కమిటీ సభ్యులు మార్క రఘుపతి గౌడ్, నల్లెల్ల అనిల్ కుమార్, ఏకు రాజు తదితరులు పాల్గొన్నారు.

## దోమల నివారణకు మందు పిచికారీ

**కాసిపేట, సెప్టెంబరు 5 :(మన ఊరి వార్త మండల ప్రతినిధి)**



దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను అరికట్టేందుకు దేవాపూర్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో శనివారం దోమల నివారణ చర్యలు చేపట్టారు. గ్రామ సర్పంచ్ సిడం రాందాస్ ఆధ్వర్యంలో ట్రాక్టర్ ద్వారా గ్రామంలోని వివిధ ప్రాంతాల్లో దోమల నివారణ మందును పిచికారీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యమే మహాభాగ్యమని, గ్రామంలో ప్రజలు జ్వరాల బారిన పడకుండా ముందస్తు చర్యల్లో భాగంగా దోమల నివారణ మందును పిచికారీ చేస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో దోమల వృద్ధికి కారణమయ్యే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు సూచించారు

## వెయ్యి రోజుల కాంగ్రెస్ ప్రజాపాలన విజయోత్సవ వేడుకలు...





**మన మీ వార్త హుజూరాబాద్ ప్రతినిధి సెప్టెంబర్ 05**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన వెయ్యి రోజులు పూర్తయిన సందర్భంగా కరీంనగర్ పట్టణంలోని ఇందిరా చౌక్ వద్ద కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు,చొప్పదండి శాసన సభ్యుడు మేడిపల్లి సత్యం గారి ఆధ్వర్యంలో నిర్వహించిన విజయోత్సవ వేడుకల్లో పాల్గొన్న హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ గారు.. ఈ కార్యక్రమంలో సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి గారు,నగర అధ్యక్షుడు అంజన్ కుమార్ గారు,ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి గారు,మాజీ శాసన సభ్యులు ఆరపల్లి మోహన్ గారు,పురమల్ల శ్రీను గారు,జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు. హుజురాబాద్ నియోజవర్గం నుండి భారీగా తరలివచ్చిన కాంగ్రెస్ శ్రేణులు జై కాంగ్రెస్ నినాదాలతో ఇందిరా చౌక్ ను మారుమ్రోగించారు...కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ఫ్లకార్డుల రూపంలో ప్రదర్శించారు. తీన్మార్ స్టెప్పులతో కార్యకర్తల్లో జోష్ పెంచారు. అనంతరం భారీ కేక్ కట్ చేశారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి.. లేకపోతే ఉద్యమం ఉధృతం!





- పీర్జాదిగూడలో బీఆర్ఎస్ భారీ బైక్ ర్యాలీ ---
విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడొద్దు: మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి

- జాబ్ క్యాలెండర్ ప్రకటించాలి.. యూత్ డిక్లరేషన్‌ను అమలు చేయాలి: పైళ్ల ప్రభాకర్ రెడ్డి

బోడుప్పల్ సర్కిల్ సెప్టెంబరు05( మన మీ వార్త):-

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యారంగ సమస్యలను పట్టించుకోవడం లేదని ఆరోపిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పీర్జాదిగూడ, మేడిపల్లి డివిజన్లలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి నాయకత్వంలో నిర్వహించిన ఈ ర్యాలీకి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువత పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. విద్యార్థులు, యువత ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని, జాబ్ క్యాలెండర్ ప్రకటించి యూత్ డిక్లరేషన్‌ను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ర్యాలీ చేపట్టారు.

మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి మాట్లాడుతూ..

కాంగ్రెస్ పాలనలో విద్యారంగం తీవ్ర సంక్షోభంలోకి వెళ్లిందని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో విద్యారంగ సమస్యలను పరిష్కరిస్తామని, మెగా డీఎస్సీ నిర్వహిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. అధికారంలోకి వచ్చి ఇన్ని రోజులు గడిచినా హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల కాకపోవడంతో పేద, మధ్యతరగతి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. పలువురు విద్యార్థులకు కాలేజీల నుంచి సర్టిఫికెట్లు అందక, వారి తల్లిదండ్రులు ఆర్థిక భారంతో సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటమాడటం సరికాదని హెచ్చరించారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని తెలిపారు.

యూత్ అద్యక్షులు పైళ్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. వెంటనె జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే రాబోయే రోజుల్లో విద్యార్థులు, యువతతో కలిసి ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు దొంతిరి హరిశంకర్ రెడ్డి, కొల్తూరి మహేష్, లేతాకుల మాధవి రఘుపతి రెడ్డి, మధుసూదన్ రెడ్డి, కౌడే పోచయ్య, మహిళా అధ్యక్షురాలు నిర్మల, సీనియర్ నాయకులు జావీద్ ఖాన్, ఆకుల మధుకర్, శ్యామల శ్రీనివాస్, యూబీఏ అధ్యక్షుడు ఆకుల సత్యనారాయణ, ఆంజనేయులు, బాలరాజు, కోనేటి వెంకట్, పింగళి జోగిరెడ్డి, యాసారం శ్రీనివాస్, మునికుంట్ల కిరణ్ గౌడ్, బుల్లెట్ శంకర్, జగన్ రెడ్డి, వీరమళ్ళ జగన్నాథం, శశిధర్ రెడ్డి, అశోక్, సతీష్, కిరణ్ నాయక్, పాశం నరేందర్ రెడ్డి, సోమేశ్, అక్షిత్, వెంకట్, నారాయణ రెడ్డి, అమర్ పటేల్, తిరుమలేష్, మధు, జమీర్, కిరణ్ గౌడ్, వారికల శ్రీనివాస్, చిరంజీవి, రమేష్, కైసర్, అనిల్, శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించిన మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి



బోడుప్పల్ సర్కిల్ సెప్టెంబరు05( మన మీ వార్త):- ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని మేడిపల్లి డివిజన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రాథమిక, ఉన్నత పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులందరినీ పూలబొకేలు అందించి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి మాట్లాడుతూ

సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని, విద్యార్థులకు విద్యతో పాటు మంచి విలువలు, క్రమశిక్షణను అందించడంలో ఉపాధ్యాయులు చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు.

అనంతరం పాఠశాలలో పనిచేస్తున్న విద్యా వాలంటీర్లకు వారి వేతనాలను ప్రధానోపాధ్యాయులు సత్యప్రసాద్ సమక్షంలో వాలంటీర్లకు మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి వేతనాలు అందజేశారు.

ఈ కార్యక్రమంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు సత్యప్రసాద్, ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు అంజిరెడ్డి, నాయకులు సత్యనారాయణ, మధు, కృష్ణయ్య, నర్సింహులు, శివరాజు, కళ్యాణ్, కృష్ణస్వామి, పాండు, ఉపాధ్యాయులు, విద్యా వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే ఎమ్మెల్యే మేఘారెడ్డి





- విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఎమ్మెల్యే
- విద్యార్థుల భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతుల్లోనే
- 55 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం
- మారుతున్న కాలానికి అనుగుణంగా బోధనలో మార్పులు అవసరం
- విద్యార్థుల్లో నైపుణ్యాలను వెలికితీయాలి...విద్యతో పాటు క్రీడలకు ప్రాధాన్యత ఎమ్మెల్యే మేఘారెడ్డి

ఉమ్మడి జిల్లా మహబూబ్నగర్ బ్యూరో సెప్టెంబర్ 05 మీ వార్త

వనపర్తి టౌన్ : విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులు అందిస్తున్న సేవలు మరువలేనివని పేర్కొన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలకు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్‌తో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ఉద్దేశించి ఎమ్మెల్యే ప్రసంగించారు. విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించడంతో పాటు వారిలో క్రమశిక్షణ, విలువలు, సామాజిక బాధ్యత, నైతికత వంటి లక్షణాలను పెంపొందించడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తున్నారని మేఘారెడ్డి తెలిపారు. విద్యార్థుల జీవితంలో తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం ఎంతో ప్రభావం చూపుతుందని అన్నారు.

విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్దుతూ సమాజ అభివృద్ధికి బాటలు వేస్తున్న ఉపాధ్యాయుల సేవలను ఎమ్మెల్యే కొనియాడారు.

తెలంగాణ ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు అందించేందుకు అనేక కార్యక్రమాలు చేపడుతోందన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్, స్పోర్ట్స్ స్కూల్స్ వంటి విద్యాసంస్థల ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు క్రీడా రంగంలో ప్రతిభను వెలికితీసుకునే అవకాశాలు లభిస్తున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న మౌలిక వసతులను సద్వినియోగం చేసుకుని విద్యార్థుల్లో నాణ్యమైన విద్యను పెంపొందించే దిశగా ఉపాధ్యాయులు మరింత అంకితభావంతో పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ విద్యార్థులకు మెరుగైన బోధన అందించాలని కోరారు.

**55 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం...**

ఈ సందర్భంగా ఉత్తమ సేవలు అందిస్తున్న 55 మంది ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఉపాధ్యాయుల సేవలను గుర్తించి సన్మానించడం ద్వారా వారిలో మరింత ఉత్సాహం, బాధ్యత పెరుగుతుందని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి యాదయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, సీఎంఓ ప్రతాప్ రెడ్డి, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు...

## ఉపాధ్యాయుల సేవలు అమూల్యం - మంచినీళ్ల శ్రీనివాస్

బోడుప్పల్ సర్కిల్ సెప్టెంబర్ 5 (మన మీ వార్త)



ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా నందిని ఎడ్యుకేషనల్ అకాడమీ అధినేత, తెలంగాణ ఉద్యమ నేత, జేఏసీ మాజీ కన్వీనర్, విద్యావేత్త, జర్నలిస్టు మంచినీళ్ల శ్రీనివాస్ ఉపాధ్యాయులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు విలువలు, క్రమశిక్షణ, నైతికత, బాధ్యతాయుతమైన పౌరసత్వాన్ని బోధిస్తూ వారి భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయుల సేవలు అమూల్యమైనవని అన్నారు. విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం, సామాజిక స్పృహను పెంపొందించడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు కేవలం పాఠాలు బోధించే వారే కాకుండా, విద్యార్థులకు మార్గదర్శకులు, స్ఫూర్తిదాతలు, భవిష్యత్ నిర్మాణకర్తలని శ్రీనివాస్ అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ, విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలని సూచించారు. ప్రతి విద్యార్థిలోని ప్రత్యేక సామర్థ్యాన్ని వెలికితీసి, సమాజానికి ఉపయోగపడేలా తీర్చిదిద్దడమే ఉపాధ్యాయుల గొప్ప బాధ్యత అని తెలిపారు. సమాజ అభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని, వారి కృషి వల్లే జ్ఞానవంతమైన, బాధ్యతాయుతమైన, సమానత్వ భావన కలిగిన సమాజం నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల సేవలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం, సమాజం కలిసి కృషి చేయాలని మంచినీళ్ల శ్రీనివాస్ ఆకాంక్షించారు.

## లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

కాసిపేట, సెప్టెంబరు 5 : (మన ఊరి వార్త మండల ప్రతినిధి)



జాతీయ న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 12న లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు దేవాపూర్ ఎస్సై గంగారం తెలిపారు. శనివారం నిర్వహించిన సమావేశంలో లోక్ అదాలత్ ద్వారా కేసుల పరిష్కారంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న వివిధ రకాల కేసులతో పాటు, కోర్టుకు వెళ్లకముందు ఉన్న వివాదాలను కూడా లోక్ అదాలత్ ద్వారా ఇరుపక్షాల పరస్పర అంగీకారంతో సత్వరంగా పరిష్కరించుకునే అవకాశం ఉందన్నారు. రాజీకి అవకాశం ఉన్న కేసుల్లో ఇరుపక్షాలు అంగీకారంతో వివాదాలను పరిష్కరించుకోవచ్చని తెలిపారు.లోక్ అదాలత్ ద్వారా సమయం, ఖర్చు ఆదా కావడంతో పాటు దీర్ఘకాలిక న్యాయ ప్రక్రియకు ప్రత్యామ్నాయంగా సులభమైన పరిష్కారం లభిస్తుందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమకు సంబంధించిన కేసులను పరిష్కరించుకునేందుకు సెప్టెంబరు 12న మందమర్రి కోర్టుకు హాజరు కావాలని కోరారు. లోక్ అదాలత్‌లో పాల్గొని వివాదాలకు సత్వర పరిష్కారం పొందాలని అధికారులు సూచించినట్లు ఎస్సై గంగారం తెలిపారు.

## ఇండియన్ గ్లోబల్ స్కూల్లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

మీ వార్త సెప్టెంబర్ 5 జిల్లా ప్రతినిధి జహీర్




సూర్యాపేట జిల్లా కేంద్రం, ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని భగత్‌సింగ్ నగర్‌లోని ఇండియన్ గ్లోబల్ స్కూల్లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ రమేష్ గారిని తోటి ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు

అనంతరం ప్రిన్సిపల్ రమేష్ గారు పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు అందరినీ ఘనంగా సన్మానించారు. ప్రతి ఉపాధ్యాయునికి శాలువా కప్పి, జ్ఞాపికలను అందజేసి వారి సేవలను అభినందించారు.

ఈ సందర్భంగా రమేష్ గారు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమైనదని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మంచి విలువలు, క్రమశిక్షణను నేర్పించడం ఉపాధ్యాయుల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు.

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ ఆనందోత్సాహాలతో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ జిల్లా, చిన్న తరహా ఖనిజాల వేలం ప్రక్రియను నిబంధనలకు అనుగుణంగా, పూర్తి పారదర్శకతతో నిర్వహించాలి జిల్లా కలెక్టర్

మన మీ వార్త సెప్టెంబర్ 05 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.



జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఐఏఎస్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో శనివారం నిర్వహించిన చిన్న తరహా ఖనిజాల వేలం కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొని సంబంధిత అంశాలపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో చిన్న తరహా ఖనిజాల నిర్వహణ, వేలం ప్రక్రియకు సంబంధించి కమిటి సభ్యులు సంయుక్తంగా క్షేత్ర స్థాయిలో పరిశీలించి నివేదిక సమర్పించాలని కమిటి అధికారులను ఆదేశించారు.

ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా వేలం ప్రక్రియను నిర్వహిస్తూ పూర్తి పారదర్శకతకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. వేలం నిర్వహణలో జిల్లా ఫారెస్ట్ అధికారి నిఖిత, ఎడి సర్వే ల్యాండ్ అధికారి శ్రీనివాసులు, ఆర్డీవో నర్సంపేట సంబధిత మండలాల తహసీల్దార్లు, ఎడి గ్రౌండ్ వాటర్ ,పొల్యూషన్ కంట్రోల్ అధికారి సంబంధిత శాఖల అధికారులు కమిటీ సభ్యులు గా తదితరులు పాల్గొన్నారు.

# ఐరాస కీలక నిర్ణయం: నవంబర్ 27 - బాల్య వివాహాల నిర్మూలన అంతర్జాతీయ దినోత్సవం












- జెఆర్సి కృషి దేశవ్యాప్తంగా 782 జిల్లాల్లో ప్రభుత్వంతో కలిసి కార్యక్రమాలు
- 5.50 లక్షలు నివారించినట్లు జెఆర్సి తెలిపిన బాల్య వివాహాల సంఖ్య
- గణాంకాల్లో మార్పు ఎన్ఎఫ్హెచ్ఎస్ -5లో 23.3% ? ఎన్ఎఫ్హెచ్ఎస్ -6లో 20.1%
- వనపర్తి ప్రత్యేకత అవగాహనతో పాటు చట్టపరమైన చర్యల ద్వారా బాల్య వివాహాల నిరోధం
- 2030 లక్ష్యం బాల్య వివాహాల పూర్తిస్థాయి నిర్మూలన

ఉమ్మడి జిల్లా మహబూబ్నగర్ బ్యూరో సెప్టెంబర్ 05 మీ వార్త

వనపర్తి జిల్లా : బాల్య వివాహాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా సాగుతున్న ఉద్యమానికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. బాల్య, బాల్య దశలో జరిగే మరియు బలవంతపు వివాహాల నిర్మూలన కోసం ప్రతి ఏడాది నవంబర్ 27ను అంతర్జాతీయ దినోత్సవంగా ప్రకటిస్తూ ఐక్యరాజ్యసమితి తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాన్ని వనపర్తిలో బాల్య వివాహాల నిర్మూలన కోసం క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ స్వాగతించింది.

**భారతదేశం నుంచి ప్రారంభమైన ఉద్యమానికి ప్రపంచ స్థాయి గుర్తింపు...**

బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రత్యేక అంతర్జాతీయ దినోత్సవాన్ని ప్రకటించాలనే లక్ష్యంతో పనిచేస్తున్న జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ (జెఆర్సి ) ఉద్యమంలో రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ వనపర్తి భాగస్వామిగా కొనసాగుతోంది. దేశవ్యాప్తంగా ప్రభుత్వాలు, పోలీసు, చట్ట అమలు సంస్థలు, పాఠశాలలు, పంచాయతీలు, గ్రామీణ సమాజాలతో కలిసి బాల్య వివాహాలను అరికట్టేందుకు జెఆర్సి భాగస్వామ్య సంస్థలు పనిచేస్తున్నాయి.

**భారతదేశం నుంచి వినిపించిన గళం ప్రపంచ సంకల్పంగా మారింది...**

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ వనపర్తి డైరెక్టర్ చిన్నమ్మ థామస్ మాట్లాడుతూ, భారతదేశం నుంచి వినిపించిన బాల్య వివాహాల నిర్మూలన గళం నేడు ప్రపంచ స్థాయి సంకల్పంగా మారిందన్నారు. బాల్య వివాహాల నిర్మూలన కోసం అంతర్జాతీయ దినోత్సవంగా నవంబర్ 27ను ఐక్యరాజ్యసమితి ఎంపిక చేయడం భారతదేశానికి గర్వకారణమని అన్నారు. ఇదే రోజున 2024లో భారత ప్రభుత్వం జెఆర్సి భాగస్వామ్య సంస్థలతో కలిసి 'బాల్ వివాహ్ ముక్త్ భారత్' ప్రచారాన్ని ప్రారంభించిన విషయాన్ని గుర్తుచేశారు.

**చట్టాలతో మాత్రమే బాల్య వివాహాలను అరికట్టలేం...**

బాల్య వివాహాలను కేవలం చట్టపరమైన చర్యలతో పూర్తిగా అరికట్టలేమని, ప్రజల్లో అవగాహన, కుటుంబాల ఆర్థిక పరిస్థితుల్లో మార్పు, విద్యకు ప్రాధాన్యత, బాలికల భద్రత వంటి అంశాలను సమాంతరంగా ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ క్రమంలో రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ వనపర్తి ఆధ్వర్యంలో పాఠశాలలు, పంచాయతీలు, గ్రామాల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రజలతో ప్రతిజ్ఞలు చేయించడం, బాల్య వివాహాల ముప్పు ఉన్న ఆర్థికంగా బలహీన కుటుంబాలను ప్రభుత్వ సంక్షేమ పథకాలతో అనుసంధానం చేయడం, బడి మానేసిన పిల్లలను తిరిగి పాఠశాలల్లో చేర్పించడం వంటి కార్యక్రమాలను చేపడుతున్నట్లు వెల్లడించారు.

**వనపర్తిలో చట్టపరమైన చర్యలతో బాల్య వివాహాల అడ్డుకట్ట...**

వనపర్తి జిల్లాలో బాల్య వివాహాల సమాచారం అందిన సందర్భాల్లో సంబంధిత అధికార యంత్రాంగంతో సమన్వయం చేసుకుంటూ చట్టపరమైన చర్యల ద్వారా వివాహాలను అడ్డుకున్నామని రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ తెలిపింది. బాల్య వివాహాల ముప్పులో ఉన్న పిల్లలను గుర్తించడం, కుటుంబాలకు కౌన్సెలింగ్ ఇవ్వడం, అవసరమైన సందర్భాల్లో అధికారులకు సమాచారం అందించడం వంటి చర్యలను కొనసాగిస్తున్నట్లు పేర్కొంది.

**జెఆర్సి ఉద్యమానికి అంతర్జాతీయ నాయకుల మద్దతు...**

బాల్య వివాహాల నిర్మూలన కోసం ప్రత్యేక ప్రపంచ దినోత్సవాన్ని ప్రకటించాలనే అంతర్జాతీయ పిలుపును జెఆర్సి వ్యవస్థాపకుడు భువన్ రిభు ముందుకు తీసుకెళ్లారు. 2026 మార్చిలో ఐక్యరాజ్యసమితిలో జరిగిన కార్యక్రమంలో సియెర్రా లియోన్ ప్రథమ మహిళ డాక్టర్ ఫాతిమా మాదా బయోతో పాటు అంతర్జాతీయ నాయకుల సమక్షంలో ఈ అంశాన్ని ప్రస్తావించారు. ఈ చొరవకు ఆమె మద్దతు తెలిపారు. తదుపరి సుమారు 67 దేశాల మద్దతుతో సియెర్రా లియోన్ నవంబర్ 27ను బాల్య వివాహాల నిర్మూలనకు అంకితమైన అంతర్జాతీయ దినోత్సవంగా ప్రకటించాలని కోరుతూ ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో తీర్మానాన్ని ప్రవేశపెట్టింది. సెప్టెంబర్ 4న ఐక్యరాజ్యసమితి ఈ తీర్మానాన్ని ఆమోదించినట్లు సంస్థ వెల్లడించింది.

**782 జిల్లాల్లో బాల్య వివాహాల నిర్మూలనకు ఉద్యమం...**

జెఆర్సి ప్రపంచంలోని ప్రముఖ బాలల హక్కుల నెట్‌వర్క్‌లలో ఒకటిగా పనిచేస్తోందని సంస్థ తెలిపింది. 'చైల్డ్ మ్యారేజ్ ఫ్రీ వరల్డ్' ప్రచారంలో భాగంగా ప్రపంచవ్యాప్తంగా బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ఉద్యమాన్ని నిర్మించేందుకు కృషి చేస్తోంది. భారతదేశంలో జెఆర్సి భాగస్వామ్య సంస్థలు అనేక రాష్ట్రాల్లోని 782 జిల్లాల్లో ప్రభుత్వ యంత్రాంగంతో కలిసి పనిచేస్తున్నాయని పేర్కొంది. స్థానిక సమాజాలు, పాఠశాలలు, పంచాయతీలు, గిరిజన, అట్టడుగు వర్గాలు, మహిళలు, పోలీసు సిబ్బంది, మత పెద్దలు, ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేస్తూ బాల్య వివాహాల నిరోధానికి చర్యలు చేపడుతున్నట్లు తెలిపింది.

**5.50 లక్షలకు పైగా బాల్య వివాహాల నివారణ...**

జెఆర్సి వెల్లడించిన వివరాల ప్రకారం, భాగస్వామ్య సంస్థల సమిష్టి కృషితో దేశవ్యాప్తంగా 5,50,000కు పైగా బాల్య వివాహాలను నివారించడంలో విజయం సాధించినట్లు పేర్కొంది. లక్షలాది మంది ప్రజలతో బాల్య వివాహ వ్యతిరేక ప్రతిజ్ఞలు చేయించినట్లు తెలిపింది.

**తగ్గుతున్న బాల్య వివాహాల రేటు...**

జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే గణాంకాలు కూడా బాల్య వివాహాల రేటులో తగ్గుదలను సూచిస్తున్నాయి. ఎన్ఎఫ్హెచ్ఎస్ -5 (2019-21) ప్రకారం 20--24 సంవత్సరాల వయస్సు గల మహిళల్లో 23.3 శాతం మందికి 18 ఏళ్లు నిండకముందే వివాహం జరిగినట్లు నమోదైంది. ఎన్ఎఫ్హెచ్ఎస్ -6 (2023-24)లో ఈ శాతం 20.1కు తగ్గినట్లు సంస్థ తెలిపింది.

**2030 నాటికి బాల్య వివాహాల నిర్మూలనే లక్ష్యం...**

బాల్య వివాహాల నిర్మూలన కేవలం ఒక ప్రభుత్వ శాఖ బాధ్యత కాదని, కుటుంబాలు, పాఠశాలలు, పంచాయతీలు, పోలీసులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజాప్రతినిధులు, మత పెద్దలు, ప్రజలు సమిష్టిగా కృషి చేయాల్సిన సామాజిక బాధ్యత అని రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ పేర్కొంది. 2030 నాటికి బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించాలనే ప్రపంచ లక్ష్యానికి అనుగుణంగా ప్రతి గ్రామంలో బాల్య వివాహాలపై అప్రమత్తత పెంచాల్సిన అవసరం ఉందని తెలిపింది. ఒక్క బాలిక కూడా బాల్య వివాహ ముప్పులో ఉన్నంతకాలం పోరాటం అసంపూర్ణమే" అనే సందేశంతో వనపర్తి జిల్లాలో అవగాహన, నిరోధం, బాలల పునరావాసం, విద్యా కొనసాగింపుపై మరింత దృష్టి సారించాల్సిన అవసరం ఉందని సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు...

## భూ భారతి సమస్యలపై బీజేపీ మహా దీక్ష లో పాల్గొని సంఘీభావం తెలిపిన పోతగాని గోపాల్ గౌడ్





నాచారం, సెప్టెంబర్ 5 ( మన మీ వార్త):

భూ భారతి చట్టం అమలులో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ ధర్నాచౌక్ వద్ద మహా దీక్ష నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఎన్. రామచందర్ రావు మరియు శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ దీక్ష కొనసాగింది. ఈ మహా దీక్షకు మద్దతుగా మేడ్చల్ అర్బన్ జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ పాల్గొని సంఘీభావం తెలిపారు. భూ భారతి అంశంలో రైతులు, భూ యజమానులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఈ సందర్భంగా నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు చంద్రమౌళి, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ రెడ్డి, కార్మిక విభాగం జిల్లా కన్వీనర్ యోగేశ్వర్ రెడ్డి, రాజి రెడ్డి, గందమల్ల గోపి, నవీన్, చింటూ, మంజుల వాణి తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని మహా దీక్షకు సంఘీభావం తెలిపారు.

## తప్పిపోయిన చిన్నారి కుటుంబ సభ్యులను పరామర్శించిన సీపీ సాయిచైతన్య

మన మీ వార్త న్యూస్) : సెప్టెంబర్ 05, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి) :-



నిజామాబాద్ మాతా శిశు సంరక్షణ కేంద్రం నుంచి తప్పిపోయిన మూడేళ్ల బాలుడు వేదాన్ష్ కుటుంబాన్ని పోలీసు కమిషనర్ సాయిచైతన్య శనివారం రాత్రి పరామర్శించారు. బాల్కొండ మండలం నాగపూర్ గ్రామానికి చెందిన వేదాన్ష్ అనే చిన్నారి గుర్తుతెలియని మహిళ చేత అపహరణకు గురైన ఘటనపై నిజామాబాద్ పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి సారించిందని సీపీ తెలిపారు. చిన్నారి కుటుంబ సభ్యులను స్వయంగా పరామర్శించి ఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. చిన్నారి తండ్రి నరేష్ తో పాటు కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి ఆందోళనను తెలుసుకున్నారు. చిన్నారి ఆచూకీ కోసం పోలీస్ శాఖ ఇప్పటికే చేపట్టిన చర్యలను కమిషనర్ సమీక్షించారు. సీసీటీవీ కెమెరాల ఫుటేజీలు, సాంకేతిక ఆధారాలు,ఘటనకు సంబంధించిన ఇతర సమాచారాన్ని సమగ్రంగా విశ్లేషిస్తూ చిన్నారి ఆచూకీని త్వరితగతిన గుర్తించాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. అలాగే గుర్తుతెలియని మహిళను గుర్తించి, ఆమె ఆచూకీని తెలుసుకునేందుకు అన్ని కోణాల్లో దర్యాప్తు ముమ్మరం చేయాలని, చిన్నారి సురక్షితంగా కుటుంబ సభ్యుల వద్దకు చేరేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులకు సూచించారు. చిన్నారి కుటుంబ సభ్యులకు పోలీస్ కమిషనర్ ధైర్యం చెప్పి,చిన్నారి ఆచూకీ కోసం పోలీస్ శాఖ అన్ని విధాలుగా కృషి చేస్తుందని భరోసా కల్పించారు. ఘటనకు సంబంధించిన ప్రతి అంశాన్ని సీరియస్‌గా పరిగణిస్తూ దర్యాప్తును వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.

# ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన 55 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాలు

- ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు
- ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహణ

మన మీ వార్త సెప్టెంబర్ 05వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

భారత మాజీ రాష్ట్రపతి, ప్రముఖ తత్వవేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను వరంగల్ జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడి ఆధ్వర్యంలో శనివారం ఆకుతోట కన్వెన్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు.

ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో వరంగల్ ఉర్సుగుట్ట ఆకుతోట కన్వెన్షన్ హాలో నిర్వహించిన గురుపూజోత్సవం సందర్భంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాల కార్యక్రమానికి ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య వర్ధన్న పేట శాసన సభ్యులు కె .ఆర్ నాగరాజు రిటైర్డ్ ఐపీఎస్, కుడా చైర్మెన్ గుండు సుధారాణి గ్రంథాలయ చైర్మన్ మీసాల ప్రకాశ్ మేర కార్పొరేషన్ చైర్మెన్ సంగ వెంకట రాజం గార్లతో కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద హాజరై డాక్టర్ సర్వే పల్లి రాధా కృష్ణన్ గారి చిత్ర పటానికి పూలమాల సమర్పించి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

**సమాజంలో ఉపాధ్యాయుడికి ప్రత్యేక గౌరవం: ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్య**

ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్య మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయులకు ఉండే గౌరవం ఎంతో ప్రత్యేకమైనదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యం, క్రీడా రంగాల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని తెలిపారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు తమ పిల్లలను కూడా ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించడం ద్వారా ప్రభుత్వ విద్యావ్యవస్థపై మరింత విశ్వాసం పెంచాలని అభిప్రాయపడ్డారు.

**ఉపాధ్యాయులకు క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలి: ఎమ్మెల్యే నాగరాజు గురుపూజోత్సవంలో ఉపాధ్యాయులకు ఘన సన్మానం...జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీతలను అభినందించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు గారు...**

ఈ సందర్భంగా జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన పలువురు ఉపాధ్యాయులను ఎమ్మెల్యే గారు ఘనంగా సన్మానించి, అభినందనలు తెలిపారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు గారు మాట్లాడుతూ.. విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులు చేస్తున్న సేవలు మరువలేనివని పేర్కొన్నారు. విద్యార్థులకు కేవలం విద్యను అందించడమే కాకుండా, వారిలో క్రమశిక్షణ, నైతిక విలువలు, సామాజిక బాధ్యతలను పెంపొందించడంలో ఉపాధ్యాయులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు అందుకున్న ఉపాధ్యాయులు తమ సేవలను మరింత విస్తృతం చేసి విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

అనంతరం పురస్కార గ్రహీతలను శాలువాలతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు.

**ఉపాధ్యాయ వృత్తికి రాధాకృష్ణన్ వన్నె తెచ్చారు: కుడా చైర్‌పర్సన్ గుండు సుధారాణి**

కుడా చైర్‌పర్సన్ గుండు సుధారాణి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తికి విశిష్టమైన గౌరవాన్ని తీసుకొచ్చిన మహానుభావుడు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ అని అన్నారు. ఉపాధ్యాయుడిగా సేవలందించి, అనంతరం ఉపరాష్ట్రపతి, రాష్ట్రపతి పదవులను అధిరోహించి దేశానికి విశేష సేవలు అందించారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని,



ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి విద్యాభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పౌష్టికాహారం అందించేందుకు మధ్యాహ్న భోజనంతో పాటు బ్రేక్‌ఫాస్ట్‌ను కూడా అందిస్తూ ఆరోగ్యవంతమైన విద్యకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.

జిల్లా కలెక్టర్ చొరవతో స్ఫూర్తి కార్యక్రమం ద్వారా 10 వ తరగతి ఉత్తీర్ణత శాతాన్ని గణనీయంగా పెంచారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

**ఉపాధ్యాయులను విద్యార్థులు ఎన్నటికీ మర్చిపోరు: జిల్లా కలెక్టర్**

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఐఏఎస్ మాట్లాడుతూ 55 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాలు జిల్లాలోని 50 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులు, ఐదుగురు ప్రైవేటు విద్యాసంస్థల ఉపాధ్యాయులు కలిపి మొత్తం 55 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాలు అందజేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో వివిధ యాజమాన్యాల పరిధిలో 834 పాఠశాలలు ఉండగా, వాటిలో 1,19,773 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని పేర్కొన్నారు. విద్యార్థులను విద్యతోపాటు అన్ని రంగాల్లో తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని అన్నారు.

ఉపాధ్యాయులు విద్యార్థుల జీవితాల్లో చెరగని ముద్ర వేస్తారని అన్నారు. విద్యార్థులు తమ ఉపాధ్యాయులను జీవితాంతం గుర్తుంచుకుంటారని పేర్కొన్నారు. తాను మొదటి తరగతిలో చదువుకున్నప్పుడు బోధించిన ఉపాధ్యాయురాలిని ఇప్పటికీ మర్చిపోలేదని గుర్తుచేశారు. తనకు చక్కటి చేతిరాత నేర్పించిన ఉపాధ్యాయుల సేవలను స్మరించుకున్నారు.

ఒక వ్యక్తి జీవితాన్ని, కెరీర్‌ను మార్చే శక్తి ఉపాధ్యాయుడికి ఉందని తెలిపారు. ఉపాధ్యాయుల కృషి, అంకితభావం వల్లే విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదుగుతున్నారని పేర్కొంటూ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలకు ఎంపికైన వారిని అభినందించారు.

**ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు**

కార్యక్రమంలో ఉపాధ్యాయుడు శ్రీధరాచార్యులు వ్యాఖ్యాతగా వ్యవహరించారు. కరీమాబాద్, కృష్ణకాలనీ, మట్టెవాడ, నెక్కొండ తదితర ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఘనంగా ఉత్తమ ఉపాధ్యాయుల సన్మానం కార్యక్రమం చివరలో ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలకు ఎంపికైన 55 మంది ఉపాధ్యాయులను అతిథులు శాలువా, సర్టిఫికెట్, మెమొంటోలతో ఘనంగా సన్మానించి పురస్కారాలు అందజేశారు. దీంతో వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో ముగిశాయి. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) వై.వి. గణేష్, రిటైర్డ్ ఐపీఎస్ అధికారి, గ్రంథాలయ చైర్మన్ మీసాల ప్రకాశ్, మేరా కార్పొరేషన్ చైర్మన్ సంగ వెంకట రాజం, డీఆర్‌డీవో నాగపద్మజ, డీపీఆర్‌వో ప్రేమలత, జెడ్పీ సీఈవో వసంతకుమారి, ఖిలా వరంగల్ మండల తహశీల్దార్ ఇక్బాల్ ,సి ఏం ఓ శ్రీనివాస్ , వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు .

printed by SHIVA D , published by SHIVA D and owned by SHIVA PRASAD , printed at Rathna graphics offset printers, 2-3-703/7, Tirumala nagar colony ,Ambeerpet, police line hyd-500013 TS. published at door no: 5-12, badyathand, Noothanakal mandal, thallasingaram, suryapet- 508221 TS, editor: SHIVA PRASAD. gmail : mivartanews@gmail.com, cell : 9515342857, TGBIL/25/A0512